# గోదావరి పుష్కరాలకు సన్నాహాలు వేగం

ఘాట్ల ఏర్పాట్లపై అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన.



2లో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 20, ఫిబ్రవరి 2026 16 పేజీలు


# ఫార్మర్ నమోదు ప్రతిష్టాత్మకం

- ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రీ ప్రారంభం
- ఇప్పటివరకు 50 శాతం మాత్రమే పూర్తయిన నమోదు
- ఈ నెలాఖరు వరకు గడువు
- 100శాతం నమోదు పూర్తయితేనే కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో జమ



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వస్తున్నారు. దేశంలో 70 పైచిలుకు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రైతులకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. ఇప్పటికే సబ్సిడీపై యంత్రాలు, రైతు భరోసా, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. పంటల సాగుకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను కూడా అందజేయడంతో పాటు వ్యవసాయ యంత్ర పరికరాలను కూడా అందిస్తున్న సంగతి తెలిసిందే.

2లో



# కర్రెగుట్టలో హై టెన్షన్..

- భారీ ఎన్‌కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు హతం
- అధికారికంగా ధ్రువీకరించని భద్రతా బలగాలు
- మేడారం అడవుల్లో చొక్కారావు జాడపై అలర్ట్
- ములుగు జిల్లాను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు
- బడే చొక్కారావు టార్గెట్‌గా కూంబింగ్





2లో

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : నక్సల్ విముక్త భారత్ లక్ష్యంగా "ఆపరేషన్ కగార్" తో హోం మంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు మార్చి 31 వరకు డెడ్లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం కొనసాగింది. అనేక ఎదురు కాల్పుల ఘటనలలో హిడ్మా లాంటి మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న మావోయిస్టు పార్టీ చీఫ్ దేవ్ జి, కోసా, బడే దామోదర్, పాపారావు కోసం భద్రత బలగాలు మరోసారి తెలంగాణ రాష్ట్ర సరిహద్దులలో ఉన్న అడవులను జల్లెడ పట్టాయి.

## రైతు కన్నీరు పెడితే రాష్ట్రానికి అరిష్టం

- రైతులకు రైతుభరోసా అందేదెప్పుడు
- పంట చేతికొచ్చే సమయం వరకు ఖాతాలో పడని డబ్బులు
- ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎదురుచూపులు తప్పడంలేదు
- రైతు కష్టాలపై ప్రభుత్వం కరుణించేనా..?

2లో



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పుకుంటూ వస్తున్నా రైతులకు అందించే రైతుభరోసా సకాలంలో అందించక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే రెండు దఫాలు రైతుభరోసా అందించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సంవత్సరం యాసంగి పంటసాగు చేస్తున్న రైతులకు ఇప్పటి వరకు రైతుభరోసా అందకపోవడంతో రైతాంగం రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

# కర్రెగుట్టలో హై టెన్షన్..

**భారీ ఎన్‌కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు హతం**

**అధికారికంగా ధ్రువీకరించని భద్రతా బలగాలు**

**మేడారం అడవుల్లో బడే చొక్కారావు జాడ పై నిఘావర్గాల అలర్ట్**

**ములుగు జిల్లాను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు**

**బడే చొక్కారావు టార్గెట్ గా క్యూబింగ్**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** నక్సల్ విముక్త భారత్ లక్ష్యంగా "ఆపరేషన్ కగార్" తో హోం మంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు మార్చి 31 వరకు డెడ్లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం కొనసాగింది. అనేక ఎదురు కాల్పుల ఘటనలలో హిడ్మా లాంటి మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న మావోయిస్టు పార్టీ చీఫ్ దేవ్ జి, కోసా, బడే దామోదర్, పాపారావు కోసం భద్రత బలగాలు మరోసారి తెలంగాణ రాష్ట్ర సరిహద్దులలో ఉన్న అడవులను జల్లెడ పట్టాయి. ఈ క్రమంలో తాజాగా ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలోని కర్రిగుట్టల అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందిన ఘటన సంచలనం కలిగించింది. మావోయిస్టుల కదలికలపై వచ్చిన విశ్వసనీయ సమాచారంతో ప్రత్యేక దళాలు అడవుల్లో కూంబింగ్ నిర్వహించాయని సమాచారం. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగడంతో భద్రతా బలగాలు కూడా కాల్పులు జరిగినట్టు తెలుస్తోంది. ఈ కాల్పులలో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి దొరికినట్లు సమాచారం. ఎన్కౌంటర్ ఘటనపై భద్రతా బలగాలు ఎటువంటి సమాచారం అధికారికంగా ధ్రువీకరించలేదు.



**మేడారం అడవుల్లో బడే చొక్కారావు జాడ పై నిఘావర్గాల అలర్ట్.**

మావోయిస్టు నాయకుడు బండి చొక్కారావు కోసం మేడారం అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక దళాలు కూంబింగ్ కొనసాగిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలను కట్టడి చేయడానికి సంయుక్త ఆపరేషన్లు భద్రతా బలగలు చేపట్టాయి. ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ అడవుల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# రైతు కన్నీరు పెడితే రాష్ట్రానికి అరిష్టం

**-రైతులకు రైతుభరోసా అందేదెప్పుడు**

**-పంట చేతికొచ్చే సమయం వరకు ఖాతాలో పడని డబ్బులు**

**-ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎదురుచూపులు తప్పడంలేదు**

**-రైతు కష్టాలపై ప్రభుత్వం కరుణించేనా..?**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పుకుంటూ వస్తున్నా రైతులకు అందించే రైతుభరోసా సకాలంలో అందించక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే రెండు దఫాలు రైతుభరోసా అందించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సంవత్సరం యాసంగి పంటసాగు చేస్తున్న రైతులకు ఇప్పటి వరకు రైతుభరోసా అందకపోవడంతో రైతాంగం రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రైతు భరోసా యాసంగి నార్లు పోసే సమయంలో పెట్టుబడి కింద ఇవ్వాల్సిన భరోసా పంట కొతకు వచ్చే సమయం వరకు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి పెట్టుబడి కింద రైతు భరోసా రాకపోవడంతో రైతులు తమ వద్ద బంగారాన్ని బ్యాంకులో తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి, ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి పంట సాగుచేశామని పంట సరైన దిగుబడి రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు అప్పుల ఊబిలో కూరుకపోతున్నామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే రైతు భరోసా అందజేస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినా నేటి వరకు రైతుల ఖాతాలో నగదు జమకాకపోవడంతో ముఖ్యమంత్రి మాటలు నీటి మూటలేనా అని రైతులు మండిపడుతున్నారు. ఇతర రంగాలపై పెడుతున్న దృష్టి వ్యవసాయ రంగంపై పెట్టి రైతులకు సకాలంలో రైతుభరోసా అందించి రైతులకు అండగా ఉండాలని రైతులు కోరుతున్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా రైతుల కష్టాలు మాత్రం మారడం లేదని, దేశానికి అన్నం పెట్టె రైతన్న దీని స్థితిని పట్టించుకునే నాదుడే లేడని రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఎన్నికల సమయాల్లోనే ప్రభుత్వానికి రైతులు గుర్తొస్తారని, ఎన్నికల ముందు వేస్తామని చెప్పి ఎన్నికల పూర్తి అయ్యాక ఆ ఊసే ఎత్తడం మానేస్తున్నారని రైతులు చర్చించుకుంటున్నారు. రైతు కన్నీరు పెడితే రాష్ట్రానికి మంచిది కాదని ఆ పరిస్థితి రాకముందే సకాలంలో రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# ప్రతిష్టాత్మకంగా ఫార్మర్ నమోదు

**ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రీ ప్రారంభం**

**ఇప్పటివరకు 50 శాతం మాత్రమే పూర్తయిన నమోదు**

**ఈ నెలాఖరు వరకు గడువు**

**100శాతం నమోదు పూర్తయితేనే**

**కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో జమ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువస్తున్నారు. దేశంలో 70 పైచిలుకు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రైతులకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. ఇప్పటికే సబ్సిడీపై యంత్రాలు, రైతు భరోసా, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. పంటల సాగుకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను కూడా అందజేయడంతో పాటు వ్యవసాయ యంత్ర పరికరాలను కూడా అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వాలు ప్రవేశపెట్టి రైతు సంక్షేమ పథకాలు అర్హులైన రైతులందరికీ అందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వము ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత కొంతకాలంగా ఫార్మర్ రిజిస్ట్రీ నత్త నడకన సాగుతున్న సంగతి తెలిసిందే. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపాలిటీ ఎన్నికలు, వ్యవసాయ పనుల్లో అధికారులు బిజీగా ఉండడంతో ఫార్మర్ కొంతమేరకు వెనకబడింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులు వేగవంతం చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్ల ఆదేశాల మేరకు గురువారము ఉమ్మడి జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. పలు శాఖల అధికారులను భాగస్వామ్యం చేశారు. కేంద్ర ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈనెల 28 నాటికి రిజిస్ట్రీ పూర్తి చేయాలని కలెక్టర్లు ఆదేశించడంతో ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల సిబ్బందిని భాగస్వామ్యం చేశారు. వీరంతా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. గత సంవత్సర కాలంగా నమోదు జరుగుతున్నప్పటికీ నత్తనడకన సాగుతుంది. ఆయా జిల్లాలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘ సిబ్బందిని అలర్ట్ చేశారు. ఈ మేరకు కార్యాచరణ రూపొందించి ప్రక్రియ వేగవంతం చేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ పాలన అధికారులకు, సహకార సంఘాల సీఈఓ లను భాగస్వామ్యం చేసి లాగిన్ ఇచ్చి గ్రామాలలోనే నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాధాన్యత ను తెలియజేస్తున్నారు. మీసేవ కేంద్రాలలో కూడా రైతులు తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించినప్పటికీ ఉపయోగించుకోలేదు. వ్యవసాయ శాఖ అధికారులు పని ఒత్తిడిల కారణంగా నిర్ణయించిన సమయంలో పూర్తి చేయలేకపోయారు. అన్ని గ్రామాలలో శిబిరాలను నిర్వహించి నమోదు చేయనున్నారు. కొందరు రైతులకు రెండు నుంచి మూడు గ్రామాలలో భూములు ఉండటము ఆ గ్రామానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉన్నారు. కొందరు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నారు. మరికొందరు ఇతర దేశాలలో కూడా ఉంటున్నారు. కొత్తగా పాస్ పుస్తకాలు ఉన్నవారు కూడా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోలేదు. వీరందరికీ ఈ రిజిస్ట్రీ ప్రాధాన్యతను తెలియజేసి వివరాలు నమోదు చేసుకునేలా చైతన్యపరిచేందుకు గ్రామాల్లో శిబిరాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. రిజిస్ట్రీ 100 పూర్తి అవుతేనే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వము నిధులను నిలిపివేసే అవకాశం లేకపోలేదు. నేనే పద్యంలో నే రిజిస్ట్రీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నూరు శాతం పూర్తిగా వించి కిసాన్ సమ్మర్ నిధి రైతుల వినియోగించుకునేలా ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించారు.

# భీమదేవరపల్లిలో బెల్ట్ మాయాజాలం

**స్టిక్కర్ ఉంటే చాలు.. సర్కారు రూల్స్ బేఖాతరు**



**భీమదేవరపల్లి : ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మద్యం మాఫియా అడ్డూఅదుపు లేకుండా సాగుతోంది. నిబంధనలకు పాతర వేస్తూ గ్రామాల్లో నిత్యావసరాలు దొరికే కిరాణా షాపుల కంటే ఎక్కువగా బెల్ట్ షాపులే వెలిశాయి. వైన్ షాపుల నిర్వాహకుల అండదండలతో యథేచ్ఛగా సాగుతున్న ఈ దందాలో ఇప్పుడు ఒక కొత్త స్టిక్కర్ మాయాజాలం వెలుగులోకి వచ్చింది. బెల్ట్ షాపుల్లో విక్రయించే మద్యం సీసాలపై ఒక ప్రత్యేకమైన స్టిక్కర్ ఉండటం ఇప్పుడు మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ స్టిక్కర్ ఉన్న బాటిళ్లను అమ్ముతున్న వారి జోలికి ఎక్సైజ్ అధికారులు వెళ్లకపోవడం, కనీసం తనిఖీలు కూడా చేయకపోవడం వెనుక పెద్ద గూడుపుఠాణీ ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్టిక్కర్ ఉన్న వారికి అమ్ముకోవడానికి అలిఖిత లైసెన్స్ ఇచ్చినట్లుగా అధికారులు వ్యవహరిస్తుండగా, స్టిక్కర్ లేని చిన్న వ్యాపారులపై మాత్రం కేసులు నమోదు చేస్తూ పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఈ బెల్ట్ షాపుల్లో ధరల దోపిడీ ఆకాశాన్ని తాకుతోంది. ఎం.ఆర్.పి నిబంధనలను నిర్వాహకులు పూర్తిగా తుంగలో తొక్కారు. స్టిక్కర్ ఉందనే ధీమాతో ప్రతి సీసాపై ఇష్టారాజ్యంగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక చిన్న నిబ్బు సీసాపై నికర ధర కంటే 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తుండగా, బీరుపై ఏకంగా 70 రూపాయల వరకు జేబులు కత్తిరిస్తున్నారు. ఇక ఫుల్ బాటిల్ విషయానికి వస్తే బ్రాండ్‌ను బట్టి 300 నుండి 500 రూపాయల వరకు అదనపు భారం వేస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. భాగంగా బంధువులు వస్తే మద్యంతో మర్యాద చేయడం ఆచారంగా వస్తోంది, కానీ భీమదేవరపల్లి మండలంలో ప్రస్తుతం ఆ పరిస్థితి ఇంటి యజమానికి పెను భారంగా మారింది. ఒక అతిథికి మర్యాద చేయాలంటే ఆ రోజు ఇంటి బడ్జెట్ మొత్తం తలకిందులు కావాల్సిందేనని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మామూళ్ల మత్తు, వైన్ షాపుల యజమానుల ధన దాహం వెరసి సామాన్యుడి జేబుకు భారీ చిల్లు పడుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఈ స్టిక్కర్ల వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకుని, గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపులను అరికట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గోదావరి పుష్కరాలకు సన్నాహాలు వేగం

**ఘాట్ల ఏర్పాట్లపై అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా గోదావరి తీరంలోని రామన్నగూడెం, ముల్లకట్ట ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న పుష్కర ఘాట్లను క్షేత్రస్థాయిలో ఆర్డీఓ వెంకటేష్ పరిశీలించారు. పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. గోదావరిలో వరద నీటి మట్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇసుక బస్తాలతో పూడ్చివేసి భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఘాట్ల వద్ద మెట్లను మరింత వెడల్పు చేసి భక్తులు సౌకర్యంగా స్నానాలు ఆచరించేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఘాట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలపై స్థానికులతో చర్చించారు. పార్కింగ్ నిర్వహణపై సీఐ శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజి విగ్రహావిష్కరణ



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

జై భవాని ట్రస్ట్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం పడమటికేశ్వపూర్ గ్రామంలో చత్రపతిశివాజీ జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా అమోగ్ దేశపతి, సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి మహాఅన్నప్రసాదం గడిల భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ తాడెం నరేందర్, వార్డు సభ్యులు జైభవాని ట్రస్ట్ అధ్యక్షులు జిల్లా రమేష్, ఉపాధ్యక్షులు బండారి సంతోష్, ప్రధాన కార్యదర్శి శేరి యాదగిరి, కార్యదర్శి చిర్ర శేఖర్‌రెడ్డి, కోశాధికారి వేములచందు, గ్రామపెద్దలు, గ్రామ యువకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పోతుల రాములు ఆర్ధికసాయం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటానని సామాజిక సేవా కార్యకర్త పోతుల రాములు యాదవ్ అన్నారు. గురువారం పొచ్చన్నపేటలో అనారోగ్యంతో మృతి చెందిన రేణిగుంట బాలయ్య కుటుంబాన్ని కలిసి పరామర్శించి, నేనున్నానని మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయంగా 5వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఇంటికివచ్చి ఆర్థికసాయం అందించిన రాములుకు రుణపడి ఉంటామని తెలియజేశారు. పోతుల రాములు యాదవ్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం అందించడం, ఆదుకోవడంలోనే జీవితం సంతృప్తి కలుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేయడానికి ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో రేణుకుంట సత్తయ్య, బాలరాజు, దిలీప్, తరిగొప్పు శ్రీశైలం, రేణుకుంట యాదయ్య, భాను, తీగల చంద్రమౌళి, మంత్రి సిద్ధులు , రేణుకుంట జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మగుడి వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ



**నర్మెట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలోని వెల్దండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ గుడికి వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి గురువారం సర్పంచ్ కంతి ఆంజనేయులు(చిరంజీవి) భూమిపూజ చేశారు. గ్రామ ఉపసర్పంచ్ బుస్సీలతా కర్ణాకర్ రెడ్డి స్వంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముందుకు రావడంతో వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంతి ఆంజనేయులు మాట్లాడుతూ గుడి నిర్మాణం చివరిదశలో ఉందని, భక్తులు, దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు వంగ భూపాల్‌రెడ్డి, కోశాధికారి జాజల వెంకటరత్నం, కొంపల్లి భాస్కర్, వార్డు సభ్యులు పిట్టల కృష్ణమూర్తి, కళ్యాణం ఉప్పలమ్మ, మంద వాసు, చేర్యాల సత్యనారాయణ, పాము దామోదర్, అరిగే శ్రీశైలం, దామెర నరసింహులు, ఇమ్మడి రవీందర్, బైరగోని మనోహర్, చేర్యాల లక్ష్మయ్య, గూటం గాలయ్య, బైరగోని శంకరయ్య, కదునూరి రమేష్, బొజ్జ గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## శాంతి వనంలో తామర పువ్వు లాంటి అరటిగెల



**నర్సంపేట,ఫిబ్రవరి 19, ప్రభాతవాం**

ఇటీవల పీస్ అవార్డు కోసం అస్సాం వెళ్లిన గోకారామస్వామి యునెస్కో ఆహ్వానం మేరకు అరుణాచల్ ప్రదేశ్ వెళ్లామన్నారు. అక్కడ కనిపించింది ఒక అందంగా ఉన్న అరటి ఎవరు చూడని ఎప్పుడూ చూడని దాన్ని వనప్రేమి వారి అనుమతితో తెచ్చి ఎయిర్పోర్ట్ వారు వారి అనుమతి నిరాకరించారన్నారు. భారత యునెస్కో ఉపాధ్యక్షుడు గోక ప్రత్యేక అనుమతి తీసుకొని తెచ్చిన మొక్క గురువారం శాంతి వనంలో కాతతో ప్రత్యేక ఆకర్షనీయంగా నిలిచింది.

## పురుగుమందుల వాడకంపై అవగాహన సదస్సు




**నల్లబెల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని పురుగుమందుల వాడకంపై ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట సీనియర్ సేల్స్ ఆఫీసర్ నాన్నబోయిన ఓదెలు మాట్లాడుతూ పంట పొలాల్లో రైతులు పురుగుమందులను వాడే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తూ రైతులు పురుగుమందులు ఆహార పదార్థాలతో కలిపి రవాణా చేయకూడదు. పిల్లలకు దూరంగా భద్రపరచవలెను. గాలి వీచే దిశగా పిచికారి చేయవలెను. పిచికారి చేసే సమయంలో ఆహార పదార్థాలు దూరంగా ఉంచవలెను. పిచికారి చేసిన పొలంలో హెచ్చరిక బోర్డులను నాటాలి. పురుగుమందుల డబ్బాలను ఏ విధమైన అవసరాలకు వాడకూడదు అని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సీనియర్ సేల్స్ ఆఫీసర్ ఓదేలు, శివకుమార్, జన్ను బిక్షపతి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవా ర్త**



హిందూ స్వరాజ్య స్థాపకుడు, సాహసానికి నిలువుటద్దం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఇనుగుర్తి మండల కేంద్రంలో గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. నాడు దేశ ప్రజలను పీడించిన మొఘల్ చక్రవర్తులు, బీజాపూర్ సుల్తానుల దౌర్జన్యాలను ఎదురించి నిలిచిన ధీరుడు శివాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వల్లంల రాజేందర్ యాదవ్, వార్డు సభ్యులు నద్దునూరి ప్రశాంత్, పెండ్లి మహేందర్, పోస్ట్ మాస్టర్ రోహిత్, లింగాల సందీప్, మట్టపల్లి హరీష్, గాడుదుల గణేష్, గాడుదుల వీరన్న, కందుల నవీన్, బోల్ల హరీష్, రాజేష్, పప్పుల రాజ్ కుమార్, గణేష్, మదన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ఛత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మిక సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మిక సేన అధ్యక్షులు మార్తా మార్కండేయ గారు ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన మండల అధ్యక్షులు తిమ్మాపురం శివ శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఛత్రపతి శివాజీ మహారాజును చరిత్రలో స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన 17 సంవత్సరాల వయస్సులోనే భవాని మాత ఖడ్గంతో హిందుత్వం పై నీలి నీడలు కమ్మిన సమయంలో విదేశీ దురక్రమణ దారుల నుంచి హిందుత్వాన్ని భారతదేశాన్ని రక్షించుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. భారతదేశంలో భారతీయులంతా ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, రంగాపురం సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, రుద్రగూడెం ఉపసర్పంచ్ ఈర్ల నాగరాజుతో పాటు హిందువులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మండలంలోని జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ అన్నారు. గ్రామాభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన పలు పనులను స్వయంగా పర్యవేక్షించారు. గురువారం గ్రామంలో ఉన్న బోరంగి రిపేర్, పైప్ లీకేజీ మరమ్మత్తు పనులను చేపట్టించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరమాత్ పనులు వేగంగా జరగాలన్నారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి, గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## వేలాడుతున్న వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



వేలాడుతున్న విద్యుత్ వైర్లతో ప్రమాదం పొంచి ఉన్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది ఉప్పరపల్లి గ్రామం గురజాల పీటర్ లూజ్ కలెక్షన్ లంకలపల్లి మొండయ్య, నవీన్ల కొమ్మాలు పంట చేనుకు విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఆనుకొని ఉన్నాయన్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని రైతు నవీన్ల కొమ్మలు అన్నారు. మొక్కజొన్న చేనుకు నీళ్లు కట్టే క్రమంలో పలుమార్లు ఎర్త్ వస్తుందని, చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే లూజు కలెక్షన్లను, సరిచేయాలని అవసరమైన చోట స్తంభాలు వేయాలని రైతులు కోరుతున్నారు.




## పెద్దంపేటలో మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల భరోసా

### 50 కిలోల బియ్యం అందజేత

**మహాదేవపూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన కాపుల కిష్టక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి దశ దినకర్మల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా కిష్టక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం మరియు వంట నూనె క్యాన్‌ను సర్పంచ్ అందజేశారు. ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గద్దం రాజు గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకానిలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

### మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

**కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు రెండవ విడత ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేవెల్లి పద్మ సమ్మయ్య, ఉప సర్పంచ్ కాటారపు రాకేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ సమ్మయ్య మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని, అందులో భాగంగానే ఈ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎ బల్ల పద్మావతి, వి.ఓ.వి.సిలు చంద్రకళ, శ్రీవాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిడిగొండ సత్యనారాయణ, గ్రామ యూత్ అధ్యక్షులు దీకొండ దేవేందర్, మాజీ సర్పంచ్ ఫిరోజ్ ఖాన్ బాబా, మాజీ ఎంపిటిసి కోసరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డు మెంబర్లు నిడిగొండ రవి, దీకొండ అనూష, రాచర్ల దేవేందర్, చింతకాని గ్రామ యూత్ ఉపాధ్యక్షులు ఆత్కూరి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మేడిపల్లి కిరణ్, నాయకులు సూరారం వెంకటేశ్వర్ రెడ్డి, ఒడెల బాపు, ఐలాపురం వెంకన్న, వడ్లకొండ సతీష్, రామకృష్ణ, తిక్క రాజు, అశోక్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు, యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ద్వారా గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే ఆదేశించిన తీరుమారని ఐకెపి అధికారుల పనితీరు

**వివోఏ గౌరవ వేతనం నిలిపివేత పై పీడికి వినతి పత్రం**

**ఏడాదికాలంగా విమర్శలు, ప్రతి విమర్శలతో కాలం వెళ్లదీత..**

**చర్యలకు ఉపక్రమించని జిల్లా స్థాయి అధికారులు..**

**చిట్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం లో పాలన అస్తవ్యస్తంగా మారి తీవ్రస్థాయికి చేరిందనే విమర్శలకు తావిస్తుంది. మునుపెన్నడు లేని విధంగా కార్యాలయంలో విమర్శలు, ప్రతి విమర్శలతో కార్యాలయ పరిస్థితి రోడ్డున పడింది. కార్యాలయంలో నెలకొన్న పరిస్థితులను పరిష్కరించాల్సిన జిల్లాస్థాయి అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలను మూటగట్టుకుని సమస్యలను భుజాన మోస్తున్నారు. పనికిరాని కక్ష సాధింపులతో ఆరోపణలు చేసుకోవడం పరిపాటిగా మారింది. జిల్లా స్థాయి అధికారులు పరిష్కార మార్గాలను అన్వేషించకపోవడం విమర్శలకు తావిస్తుంది. మండలంలోని ఐకెపి కార్యాలయం పై నెలకొన్న పరిస్థితులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ చూపి సంబంధిత అధికారులపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఎమ్మెల్యే ఆగ్రహించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం పరిస్థితి ఏ స్థాయికి చేరుకుందనే విమర్శలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. సమస్య ఎంత జటిలమైన స్థానిక అధికారులు, జిల్లాస్థాయి అధికారులు పరిష్కరించాల్సి ఉంటుంది. తారాస్థాయికి చేరిన మండల స్థాయి సమస్యను పరిష్కరించాలని స్వయంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం ఆయన ఆదేశాలను బే ఖాదర్ చేసినట్లు అవుతుంది. ఎమ్మెల్యే స్థాయి అధికారులు ఆదేశించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల మహిళా సంఘాలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ఉన్న ఐకెపి కార్యాలయంలో ముగ్గురు సీసీలు, 30 మంది వివో ఏలు , ఏపీఎం నిత్యం విధులు నిర్వహిస్తూ ఉంటారు. అయితే మండల కేంద్రానికి చెందిన గాంధీ వివో ఏ, సీసీల మధ్య నెలకొన్న సమస్య గత ఏడాది కాలం పాటు కొనసాగుతూ ఉంటుందని మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం పథకాలను రూపొందించి, అమలుపరుస్తుందని నిత్యం ప్రకటనలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో గత ఏడాది కాలం పాటు చోటు చేసుకుంటున్న సమస్యను జిల్లా స్థాయి అధికారులు పరిష్కరించకపోవడం విమర్శలకు స్థావిస్తుంది. వ్యక్తిగత కక్షలతో కార్యాలయం పరువు బజారున పడినప్పటికీ జిల్లాస్థాయి అధికారులు స్పందించకపోవడం ఏంటని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. కార్యాలయంలో పనిచేసే సీసీలు, ఒక వివో ఏ మధ్య తలెత్తిన వ్యక్తిగత కక్షను దృష్టిలో ఉంచుకొని ఈ రాద్ధాంతం కొనసాగుతుందని వివో ఎ లా సంఘం నాయకులు మండిపడుతున్నారు. ఈ క్రమంలో గాంధీ విఓఏ సమస్యను పరిష్కరించాలని , అకారణంగా నిలిపివేసిన గౌరవ వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం చర్చని అంశంగా మారింది. వివో ఏ గౌరవ వేతనం ఇవ్వకుండా అడ్డుపడిన సీసీలపై చర్యలు తీసుకోవాలని జిల్లాస్థాయి అధికారులను కోరడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి మధ్య నెలకొన్న సమస్య, సంబంధాలపై సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఉందని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఏడాదికాలంగా విమర్శలు, ప్రతి విమర్శలు, ఫిర్యాదులు తారాస్థాయికి చేరాయి. సంఘాలలో అవినీతి అక్రమాలు జరిగితే జిల్లాస్థాయి అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. వ్యవస్థలో జరిగే వ్యక్తిగత కక్షల నివారణ కోసం జిల్లాస్థాయి అధికారులు చేసేదేమీ లేదని చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. అయితే జిల్లాస్థాయి అధికారులు సైతం సీసీలకు వత్తసు పలుకుతూ వివో ఏ ల పై జరుగుతున్న వ్యక్తిగత కక్షలకు ఆజ్యం పోస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సమస్యకు పరిష్కార మార్గాలను కనుగొని, పరిష్కరించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎమ్మెల్యే స్థాయి అధికారులు ఆదేశించినప్పటికీ మండల స్థాయి అధికారుల్లో మార్పు రాకపోవడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా ఐకెపి కార్యాలయాల్లో లేని సమస్య మండల కేంద్రంలోని కార్యాలయంలో ఉత్పన్నం కావడం పట్ల జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడుతున్నట్లు తెలుస్తోంది.

# మండలం నుండి రాష్ట్ర స్థాయికి ప్రయాణం

**పలిమెల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



పలిమెల మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన పెద్ది భవాని, గావిడి సషిత, సోమనపల్లి సురేందర్ వీరందరు కబడ్డీలో 75 కేజీల కంటే తక్కువ బరువు విభాగంలో మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ చాటుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికైనారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో భాగంగా నారాయణపేట్‌లో నేటి నుండి 23 వరకు జరిగే పోటీలకు బయలుదేరారు. వీరి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు కావడం ఉన్నప్పటికీ పేదరికం అడ్డుకోలేదు. స్థానిక సహకారాలు... మండల స్థాయి, జిల్లా స్థాయిలో వీరిని ప్రోత్సహించిన పీఈటీలు , అధికారులు, నాయకులకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. సర్వాయిపేట సర్పంచ్ లంగారి రాజు ఆర్థిక సహాయం అందించడంపై పలువురు అభినందించారు. మండల ఇంచార్జ్ పీఈటీ కలుగూరి శేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారుల ఆశలు...ఎంపికైన క్రీడాకారిణులు రాష్ట్ర స్థాయిలో గెలిచినా పై స్థాయిలకు అవకాశం ఉంటుందని, సీఎం కప్ గ్రామీణ ప్రతిభలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుందని పేర్కొన్నారు. మంచిగా ఆడి మండలం, గ్రామానికి, అధికారులకు పేరు తీసుకురామని ధైర్యంగా చెప్పుకున్నారు. సర్పంచ్ స్పందన...సర్పంచ్ లంగారి రాజు గ్రామం నుండి ఉన్నత స్థాయికి ఎదిగే ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం ఉంటుందని తెలిపారు. గట్టిగా ప్రయత్నించి తల్లిదండ్రులు, ప్రాంతానికి పేరు తీసుకురావాలని, యువత వీరిని ఆదర్శంగా తీసుకుని క్రీడలు, చదువులో రాణించాలని కోరారు. డిగ్రీ చదువుతున్న వీరు క్రీడలతో పాటు చదువులోనూ ఉన్నత శిఖరాలు చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కనకం సారయ్య కుటుంబానికి బయ్యారం సర్పంచ్ పరామర్శ

### 25 కిలోల బియ్యం అందజేత

**కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని బయ్యారం గ్రామానికి చెందిన కనకం సారయ్య ఇటీవల మరణించడంతో, ఆయన కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ ఇనుగాల లింగయ్య మరియు స్థానిక ప్రజాప్రతినిధులు గురువారం పరామర్శించారు. సారయ్య చిత్రపటానికి నివాళులర్పించిన వారు, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి తక్షణ సాయంగా 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు. ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాపు గౌడ్, వార్డు సభ్యులు సాగె మహేష్, పసుల సురేందర్, ఐలి రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కత్ కళాకారుల జీవనోపాధి మెరుగుపడాలి

**- ఎల్లంలకి గుర్తింపు రావాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

ఇక్కత్ చేనేత కళాకారుల జీవనోపాధి మెరుగుపరచడానికి జిల్లా యంత్రంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. యునైటెడ్ వే హైదరాబాద్ (యుడబ్ల్యుహెచ్), పెర్నోడ్ రిచార్డ్ ఇండియా ఫౌండేషన్ (పీఆర్ఐఎఫ్)లు కలిసి చేనేత మహిళా ప్రావిణ్యత శిక్షణ కార్యక్రమాన్ని ఎల్లంలలోని వివర్స్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జనగామలో కూడా ఇక్కత్ మార్కెటింగ్ పెరగాలన్నారు. మహిళలు కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఆసక్తి చూపుతారన్నారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కి తగ్గట్టుగా కొత్త కొత్త డిజైన్‌లను నేర్చుకోని



వ్యాపార రంగంలో రాణించాలన్నారు. ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళా చేనేత కళాకారులకు రుణాలను మంజూరు చేస్తామని, సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగాన్ని విస్తరించుకోవాలన్నారు. బ్రాండింగ్, మార్కెటింగ్, సేల్స్ మొదలగు అంశాల్లో మార్పులు రావాలన్నారు. మిగతావారికి స్ఫూర్తి కలిగేలా ఈగ్రామ మహిళ చేనేత కళాకారులూ చేనేతరంగంలో అభివృద్ధి చెందాలన్నారు. మనకు ఉన్నకళలతో మన ఊరిలోనే వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలన్న టెక్నిక్స్ తెలుసుకుంటే ఉపాధికోసం ఎక్కడికోవెళ్లి కష్టపడాలిసిన అవసరం రాదన్నారు. ఈ కార్యక్రమంలో 50మంది ప్రీలూమ్, 40మంది లూమ్, 20మంది నేచురల్ డైయింగ్ శిక్షణపూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు, 77మంది వృద్ధులు, ప్రత్యేక సామర్థ్య ధారులకు మోధా పెడల్ లిఫ్టింగ్ మెషిన్లు పంపిణీ చేశారు. 500మంది చేనేత కళాకారులకు కంటి స్క్రీనింగ్ చేసి 400మందికి కళ్లద్దాలని అందజేశారు. ఈ సమావేశంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం, యుడబ్ల్యుహెచ్ సీఈఓ రేఖా శ్రీనివాసన్, రిటైర్డ్ బ్రిగేడియర్ గణేశంపల్లె, డిజైనర్ కొండా కవితారెడ్డి, పీఆర్ఐఎఫ్ నుంచి స్మృతిపటార్, లోవిష్ మల్హోత్రా, సొసైటీ ప్రెసిడెంట్ బిర్రు వెంకటేశం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్‌లో టాప్ ర్యాంక్ టార్గెట్

**- ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా బోధన నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

పదవ తరగతి పరీక్షల సమర్థవంతమైన నిర్వహణ, ఉత్తమ ఫలితాల సాధన కోసం చేపట్టిన విజయోస్తు 2.0" కార్యక్రమం కింద ప్రత్యేక కార్యాచరణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. పునాదిస్థాయి అక్షరాస్యత - సంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎస్) కార్యక్రమం పురోగతి, పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మండల విద్యాధికారులు, క్లస్టర్ హెడ్ మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో గురువారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోస్తు 2.0లో భాగంగా జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రతీవిద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల స్థాయిలో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. ప్రీఫైనల్, మాక్ టెస్ట్‌ల ఫలితాల



ఆధారంగా విద్యార్థులను స్థాయివారీగా వర్గీకరించి బోధన నిర్వహించాలన్నారు. బలహీన, ప్రమాదంలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించాలని, ప్రతి ఉపాధ్యాయుడు కొంతమంది విద్యార్థులను దత్తత చేసుకొని వ్యక్తిగత పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్య ప్రశ్నలు, మోడల్ పేపర్లు బిట్ బ్యాంక్ ఆధారంగా ప్రతిరోజూ సాధన కల్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రోజువారీ పురోగతిని సమీక్షించి రికార్డు నిర్వహించాలన్నారు. పరీక్షల సమయంలో ఒక పరీక్షకు మరో పరీక్షకు మధ్య లభించే విరామ సమయాన్ని విద్యార్థుల అభ్యాసానికి ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తదుపరి పరీక్షకు సంబంధించిన ముఖ్య అంశాల పునశ్చరణ నిర్వహించాలని, సందేహ నివృత్తి సెషన్లు ఏర్పాటు చేయాలన్నారు. బిట్ పేపర్లు, ముఖ్య ప్రశ్నలపై విద్యార్థులు సాధన చేయాలని, విద్యార్థుల్లో పరీక్ష భయం తొలగించేలా కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మాక్ టెస్ట్‌ల ఆధారంగా విద్యార్థులను వర్గీకరించి బోధన చేయాలని, ఐటమ్ బ్యాంక్ సిద్ధంచేసి తరగతి గదిలో సాధన పెంచాలన్నారు. విజయోస్తు 2.0 కార్యక్రమం ద్వారా జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో గరిష్ట ఉత్తీర్ణత సాధించడం, ఎఫ్ఎల్ఎస్ కార్యక్రమంలో గుణాత్మక అభ్యాస ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

# ఈరన్నగుట్ట క్రషర్ అనుమతులు రద్దుచేయాలి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని కోమళ్ల గ్రామంలో ఉన్న ఈరన్న గుట్ట క్రషర్ అనుమతులు వెంటనే రద్దుచేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు ఆ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పూర్తివిచారణ జరిపి నివేదికను అందజేయాలని జిల్లా మైనింగ్ శాఖ ఏడీ విజయ్ కుమార్‌ను ఆదేశించారు. అనంతరం కోమళ్ల గ్రామసర్పంచ్ వల్లాల అశోక్, మాజీ సర్పంచ్ బొల్లపల్లి మంజుల మధుసూదన్ మాట్లాడుతూ క్రషర్ నిర్వాహకులు కోమల్ల గ్రామ గత పాలక వర్గానికి తెలియకుండా, కనీసం గ్రామసభ తీర్మానం లేకుండా 2023 సంవత్సరంలో నాటి తహసిల్దార్ నుంచి అక్రమంగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను పొంది ప్రస్తుతం ఈరన్న గుట్ట వద్ద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత తహసీల్దార్ జారీ చేసిన ఎన్వోసీ తేదీ కన్నా ముందుగానే నాటి సర్పంచ్ బొల్లపల్లి మంజుల నేతృత్వంలోని పాలకవర్గం 17 జూన్, 2019న గ్రామ పరిధిలో ఉన్న పొట్టిగుట్ట, ఈరన్న గుట్టపై గ్రానైట్ క్వారీ, క్రషర్‌కు సంబంధించి ఎలాంటి త్రవ్వకాలు జరపొద్దని గ్రామసభలో తీర్మానం కూడా చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా క్రషర్ నిర్వాకులకు అక్రమంగా జారీచేసిన ఎన్వోసీని వెంటనే రద్దు చేయడంతో పాటు గ్రామ పాలక వర్గానికి తెలియకుండా దాన్ని జారీ చేసిన గత తహసిల్దార్‌పై శాఖపరమైన విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నర్రా అశోక్, వార్డ్ మెంబర్లు నీల సంపత్, వెలిశాల లావణ్య, బంద మహేశ్వరి, బండి ప్రేమ్‌కుమార్, కొరిపెల్లి శ్రీనివాసరెడ్డి, బంద ప్రవీణ్ తాళ్లపల్లి కుమారస్వామి, కన్నారపు ప్రభాకర్, బొల్లపల్లి అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై సదస్సు




**రఘునాథపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

పీఎంశ్రీ ఇంటర్వేన్షన్ మెంటారింగ్ బై ఎక్స్పర్ట్ టాక్ నిర్వహణలో భాగంగా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కృత్రిమ మేధ డేటా సైన్స్ అవగాహన సదస్సు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ప్రధానవక్తగా ప్రముఖ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ డేటా సైంటిస్ట్ కాలమిస్ట్ రాకెట్ పరిశోధనల నిపుణుడు అక్కిరాజు హరికిషోర్ హైద్రాబాద్ పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పాఠశాలస్థాయి నుండే ఏఐ పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. ఏఐ ద్వారా విద్యరవాణా వ్యవసాయం బ్యాంకింగ్ ప్రభుత్వ కార్యకలాపాలలో వేగం ఖచ్చితత్వం పెరుగుతుందని, సమయం ఆదా అవుతుందని, డేటాసైన్స్ ద్వారా ఆయా రంగాలలో మోసాలను ముందే గుర్తించి అరికట్ట వచ్చునని వ్యాధులను, వాతావరణ ముప్పులను పంటనష్టాన్ని ముందే అంచనా వేయవచ్చని తద్వారా సవరణ చర్యలు చేపట్టవచ్చునన్నారు. ఈసమావేశంలో ఇంచార్జి ఉపాధ్యాయులు పంచాంక్షర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నర్సయ్య, ప్రవీణ్. సోమన్న, రమేష్, శ్రీకాంత్, ప్రసన్న, కళావతి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచన మేరకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాని, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్‌తోపాటు జనగామ ఆర్డీవో గోపిరామ్ లను గురువారం మర్యాదపూర్వకంగా జనగామ నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తోపాటు వివిధ వార్డ్ కౌన్సిలర్లు చెంచారపు కరుణాకర్‌రెడ్డి, రామగళ్ళ విజయ్, నీరటి రజిని, వంగ ఉమా, అండాలు, దోర్నాల అనిత, పాముకుంట్ల ప్రసాద్ కలిసారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనసి క్రాంతి, రంగరాజు ప్రవీణ్, దోర్నాల వెంకటేశ్వర్లు, వంగ యుగంధర్, కడమంచి రమేష్, వాసు, సురేష్‌రెడ్డి, రాజు, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

చిన్నముప్పారం గ్రామంలోని ప్రైమరీ స్కూల్ నుంచి గురుకులం పరీక్షల కోసం ప్రీపేర్ అవుతున్న విద్యార్థులకు గురువారం నాడు యాదవ్ యంగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు జక్కుల కృపాకర్ యాదవ్ మరియు ఉపాధ్యక్షుడు కోట్టం అశోక్ యాదవ్ ఆద్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు ఇతర వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, సర్పంచ్ రాయిలి భవానీ శేఖర్, తాడబోయిన దేవేందర్, కట్ల అనిల్, నర్ర నరేష్, కారుపోతుల ఉమేష్, మార్గం ఉమేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కేన్ వృక్ష సంపదతో పాటు రామప్ప దేవాలయంను సందర్శించిన ఫారెస్ట్ అధికారులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలం లోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయం ను గురువారం తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న 41 మంది ఫారెస్ట్ అధికారులు డిసిఎఫ్ వో గంగారెడ్డి ఆధ్వర్యంలో రామప్ప దేవాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వారితో పాటు కెనడా దేశానికి చెందిన వారు కూడా రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయాన్ని చూడటానికి వచ్చిన పాఠశాల విద్యార్థులు వారితో ఫోటోలు దిగటానికి ఆసక్తి కనబరిచారు. ఆలయ విశిష్టతను శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ లు గోరంటల విజయ్ కుమార్ తాడబోయిన వెంకటేష్ వివరించారు. అనంతరం వారు రామప్ప చెరువుతో పాటు పాలంపేట గ్రామ శివారులోని కేన్ మొక్కలను సందర్శించారు. కేన్ వృక్ష సంపద గురించి వాటి వల్ల కలిగే లాభాల గురించి స్థానిక అటవీ అధికారులు తెలియజేశారు. వారి వెంట టూరిస్ట్ పోలిస్ లు శ్రీనివాస్, బద్రు, పారెస్ట్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని మెయిన్ రోడ్డు సర్కిల్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసిన అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు అజయ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారత జాతి గర్వకారణమని, ఆయన చూపిన ధైర్యం, పరా క్రమం, దేశభక్తి ప్రతి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. హిందూ సంస్క ృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆయన చేసిన కృషి స్ఫూర్తి దాయకమని, యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలో కాషాయం జెండా పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ మామడిశెట్టి సుగుణ, శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

### జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి.

**మంగపేట ఫిబ్రవరి19, ప్రభాతవార్త.** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండలం లోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టం రామయ్య గత కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో బాధపడుతూ స్వర్గస్థులు అవ్వగా వారి దశదిన కర్మలకు గాను వారి నివాసం వద్దకు వెళ్లి అయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూపాయలు 5000 వేల ఆర్థిక సాయం చేసి అన్ని వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని ధైర్యం చెప్పిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి అదేవిధంగా అదే గ్రామానికి చెందిన మద్దిరాల సామ్రాజ్యం అనారోగ్యం తో చనిపోవగా వారి కుటుంబం కు రూపాయలు 5000 ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దామెర సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్స య్య, మార్పుల దయాకర్ రెడ్డి, ఎర్ర బాల నర్స య్య, ఎస్ డి. పాషా, బూర్గుల సతీష్, దమేరా యకయ్య పాల్గొన్నారు.



## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.

మంగపేట ఫిబ్రవరి 19, ప్రభాతవార్త.



మంగపేట మండల కేంద్రంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు పరిపాలనా నైపుణ్యం గురించి వివరించారు. జ్వాల చారిటబుల్ ట్రస్ట్ సలహాదారులు మయూరి నరేష్ మాట్లాడుతూ 1630లో మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించిన శివాజీ, చిన్ననాటి నుంచే స్వరాజ్య స్థాపన లక్ష్యంగా కృషి చేశారని తెలిపారు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, ప్రజల రక్షణ కోసం కట్టుదిట్టమైన పరిపాలన అమలు చేశారని పేర్కొన్నారు. మహిళల గౌరవం, రైతుల సంక్షేమం మరియు ధార్మిక సహనానికి ప్రాధాన్యత ఇచ్చిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ గౌరవసలహాదారులు మయూరి స్టూడియో నరేష్ కోశాధికారి గగ్గురి మహేష్, ట్రస్ట్ సభ్యులు , దుకాణదారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకలు యువతలో దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించేలా నిలిచాయి.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని మహ్మద్ గౌస్ పల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరెకులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఛత్రపతి శివాజీ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, మొఘల్ సామ్రాజ్యానికి సవాలు విసిరిన మహావీరుడని కొనియాడారు. స్త్రీలను గౌరవించిన, హిందూ ధర్మాన్ని కాపాడిన ధీరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. యువత శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుల కార్తీక్, ఉప సర్పంచ్ రఘు, వార్డు సభ్యులు ఇరువాల యుగేందర్, అశోక్, ఆరె కుల సంఘ నాయకులు తిప్పారపు కిషన్ రావు, సురవు యువరాజు, కుడుతల రమేష్, లింగదారి రమేష్, సావూరి సుధాకర్, బాసిడి ఆగయ్య, బాసిడి వంశీ, శశి, రఘు, లింగరావు, రాజు, నాగార్జున, శంకర్ రావు, రాజేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త



## గోల్డెన్ ప్యారెట్ మిరప పంట ప్రదర్శన

మల్లూరులో అవగాహన సదస్సుకు 200 మంది హాజరు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో గురువారం చిడం ముకుందం మిరపక్షేత్రంలో విత్తన కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎలైట్ సీడ్స్ సంస్థకు చెందిన ‘గోల్డెన్ ప్యారెట్’ మిరప రకంపై రైతులకు ప్రదర్శన ఏర్పాటు చేశారు. మంగపేట మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రదర్శనలో ఉన్న మిరప పంటను పరిశీలించిన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రకం మిరపలో సాధారణంగా కనిపించే తెగుళ్ల లేకపోవడంతో పాటు, రసం పీల్చే పురుగులను తట్టుకునే సామర్థం ఉందని పేర్కొన్నారు. అధిక దిగుబడి ఇవ్వగల సామర్థం ఉండటం రైతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ రీజినల్ మేనేజర్ చల్లా నరేందర్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్లు సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ డిస్ట్రిబ్యూటర్ బత్తుల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు. రైతులకు పంట సాగు విధానాలు, సంరక్షణ చర్యలపై సూచనలు అందించారు.

## ఛత్రపతి శివాజీ ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం

ప్రభాతవార్త ఏటూరునాగారం ఫిబ్రవరి 19



ఛత్రపతి శివాజీ ధైర్యసహసాలు నేటి యువతకు ఆదర్శమని , చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని హిందు సమాజం కోసం పోరాటం చేయాలని బజరగ్దల్ వరంగల్ జిల్లా సంఘటన మంత్రి శివరాములు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బజరగ్దల్ ములుగు జిల్లా సుంకరి ప్రవీణ్, మండల సంఘటన అధ్యక్షుడు వద్ది నరేష్ ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఓడవాడ నుంచి శివాజీ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ, శోభాయాత్రను నిర్వహించారు. శివాజీ జంక్షన్లో ద్వజం(జెండాను) శివరాములు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఇంటిలో ఒక శివాజీగా మారాలని, హిందువులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలన్నారు. ఐక్యంగా ఉద్యమాలు చేసేందుకు యువత నడుం కట్టాలన్నారు. లవ్‌జీహాది, మాతమార్పిడిపై ఎదురుదాడులు చేయాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్క హిందువుకు అన్యాయం జరిగినా వెంటనే కద్గం తీసుకొని ఉద్యమానికి తరలివెళ్లాలన్నారు. దేవాలయాలు, హిందు నాయకుల విగ్రహాలను కాపాడుకోవాలన్నారు. ప్రతి పల్లెల్లో శివాజీ స్ఫూర్తిని నింపాలని కోరారు. కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, కోశాధికారి దీనబాంధవస్వామి, బీజేపీ అధ్యక్షుడు చక్రవర్తి, జనార్ధన్, జూపాక పవన్, రాజేష్, అఖిల్, రాధాకృష్ణశర్మ, గాడిచర్ల రాజశేఖర్, అర్జున్ సింగ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహారాజ్ చత్రపతి శివాజీ 396 వ జయంతి

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 19**



తిరుమలాయపల్లి గ్రామంలోని పాఠశాలలో పదవ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్ ,ప్రాక్టీస్ పేపర్స్, పెన్నులు, పెన్సిల్లు అందజేసి వారు పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షి ంచిన భవాని యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులక ఉపాధ్యాయులు, వశపాక ఎల్లయ్య ముద్రబోయిన సాయి ,మెరుగు గణేష్ మెరుగు ప్రశాంత్, బండి శివకుమార్, దొంతరబోయిన రాజు ,గుడి కిరణ్ రెడ్డి గుడి రాజు, గాజు అజయ్ ముద్రబోయిన మహేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఆత్మకూర్ మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిసోలార్ ప్రోత్సాహంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందం

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19**

ఆత్మకూర్ గ్రామం మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, డీసీసీ అధ్యక్షులు !! కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలతో కలిసి సోలార్ ప్యానెల్స్‌ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సోలార్ వ్యవస్థను విస్తృతంగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి, నెట్‌జీరో దిశగా తీసుకెళ్లే వినూత్న కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్‌ను మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేయడం ఆనందదాయకమన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం పెంపొందించడం ద్వారా విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ సబ్సిడీలతో దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని, నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పేదల కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## శివ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన విష్ణురెడ్డి

**కాజిపేట్ ఫిబ్రవరి19(ప్రభాత వార్త)**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటకు చెందిన పోతరబోయిన శివకుమార్ బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుద ాఘాతంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్ రెడ్డి, అల్లుడు, విష్ణురెడ్డి, శివకుమార్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వీర శివాజీ జయంతి ఉత్సవాలు

**సంగ్నే , ప్రభాతవార్త , ఫిబ్రవరి 19 :**

భరతమాత వీర పుత్రుడు, అలుపెరగని హిందూ సనాతన ధర్మ పోరాట యోధుడు, మహిళల ఆత్మగౌరవ పితామహుడు చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జన్మదిన సందర్భంగా ్నసగ్నే మండలం పరిధిలోని తీగరాజుపల్లి, ఆశాలపల్లి, రామచంద్రపురం తోపాటు సంగ్నే మండల కేంద్రంలో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తీగరాజు పల్లి, ఎన్టీఆర్ చౌరస్తాలో చత్రపతి శివాజీ జయంతి వేడుక ఆరెకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కేర్ల నర్సింగ్గం శివాజీ యూత్ అధ్యక్షుడు లడే దేవేందర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథులుగా సంగ్నే మండల ఎస్సై వంశీకృష్ణ, స్థానిక గ్రామ సర్పంచ్ కరదు జూ జూ మ్ కరజుగుత్తా గోపాల్ పాల్గొన్నారు. ఉత్సవ ప్రారంభం ముందు గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో గల చత్రపతి శివాజీ విగ్రహానికి ఎస్సై వంశీకృష్ణ, సర్పంచ్ గోపాల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ప్రతిభకు ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు చేయూత

**నడికుడ, ఫిబ్రవరి 19(ప్రభత వార్త):**

మండలం కాంటాత్మకూర్ గ్రామానికి చెందిన సాఫ్ట్ బాల్ క్రీడాకారుడు బుస్స రాజు సాధించిన విజయం పట్ల హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అభినందించి, ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా 7500/ రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారుగోవాలో ఫిబ్రవరి 25, 2026న జరగనున్న 22వ సీనియర్ సౌత్ జోన్ నేషనల్ మెన్ టీమ్ సాఫ్ట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు తరపున కాంటాత్మకూర్ గ్రామానికి చెందిన బుస్స రాజు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా రాజు, ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన క్రీడాకారుడైన రాజును ప్రోత్సహించేందుకు, తన స్వంత ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వెంకట్రామ్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్రీడల్లో రాణించే ప్రతిభావంతులైన గ్రామీణ యువతకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. బుస్స రాజు గతంలోనూ తన ప్రతిభను చాటుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం



వహిస్తూ హర్యానా, మహారాష్ట్ర, కేరళ, పంజాబ్ వంటి రాష్ట్రాలతో పాటు అండమాన్ నికోబార్ దీవుల్లో జరిగిన పోటీల్లో కూడా పాల్గొని తన క్రీడా పటిమను ప్రదర్శించారు. ఈ ప్రాంతాల్లో జరిగిన వివిధ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి పలు ప్రైజులు మరియు ప్రశంసా పత్రాలను కైవసం చేసుకున్నారు. వరుసగా పోటీల్లో పాల్గొంటున్న రాజు, ఇప్పుడు గోవాలో జరగబోయే సౌత్ జోన్ నేషనల్ పోటీల్లో తెలంగాణకు పతకం తీసుకురావాలనే పట్టుదలతో ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరపాక భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యువత ఉన్నారు.

## శివాజీ మహారాజ్ 396 వ జయంతి

**కాజిపేట్ ఫిబ్రవరి19(ప్రభాత వార్త)**



శివాజీ మహారాజ్ 396వ జయంతి పురస్కరించుకొని హిందు వాహిని ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శివాజీ మహారాజ్ని ఘనంగా ఊరేగిస్తూ మడికొండ బ్రిడ్జి నుంచి మొదలై వరంగల్ తోట గార్డెన్ వేణుగోపాల్ స్వామి గుడి వరకు ఈ యాత్ర కొనసాగింది. ఈ యాత్రలో ముగిత్యాల గోష్మాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విచ్చేశారు, ఈ యాత్రని హిందూ వాహిని హనుమకొండ జిల్లా అధ్యక్షులు చత్రపతి శివాజీ, పెసరు తిలక్ కుమార్, జెండా ఊపి ఈ యాత్రని ప్రారంభించారు, ఈ సందర్భంగా స్పెషల్ తిలక్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆధ్వర్యంలో ఇలాగే చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం మానవాయితీగా వస్తుంది ఈ సంవత్సరం రాజాసింగ్ ఈ యాత్రకు రావడం చాలా సంతోషకరంగా ఉంది, జై శివాజీ అంటూ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొక్నాంటెస్టెడ్ కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్

**కాజిపేట్ ఫిబ్రవరి19(ప్రభాత వార్త)**



పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ కు చెందిన సమ్మయ్య, కుమారుడు నరేందర్ అఖిలా ల పెళ్లి రిసెప్షన్ లో పాల్గొని అక్షంతలతో ఆశీర్వదించిన 47 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల. విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజేష్ ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు

## రోడ్డు దాటుతుండగా లారీ ఢీ వ్యక్తి మృతి

**దామెర ఫిబ్రవరి 19, ప్రభాత వార్త**

.19.02.2026 గురువారం రోజున దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒగ్లాపూర్ గ్రామం వద్ద దమ్మన్నపేట వైపు నుంచి టూవీలర్ పై రహదారి దాటుతున్న ఒగ్లాపూర్ కి చెందిన సిలువేరు మల్లయ్య (50) ను హనుమకొండ వైపు నుంచి గుడెప్పాడ్ కు వెళ్తున్న లారీ వేగం గా వచ్చి ఢీకొట్టినది. దీంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. మృతుని భార్య సిలువేరు రాధ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మామిడిశెట్టి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు పేర్కొన్నారు.

## నూతన దంపతులనుఆశీర్వదించిన,కాంటెస్ట్, కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్



**కాజిపేట్ ఫిబ్రవరి19(ప్రభాత వార్త)**

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ బాపూజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎనగందుల మాలతి కుమార్తె పుష్పలత సునీల్ ల పెళ్లి లో పాల్గొని అక్షింతలతో ఆశీర్వదించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్, సందెల. విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు, ఉమ్మడి నాగరాజు, ఇమ్మడి రవి, ఫ్రాన్సిస్, సుధాకర్, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి ఒకరికి తీవ్ర గాయాలు

**కాజిపేట్ ఫిబ్రవరి19(ప్రభాత వార్త)**

ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగిన ఒక విషాదకర ఘటనలో విద్యుత్ షాక్‌కు గురై ఒక యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా, గాయపడ్డారు.

ఘటన వివరాలు, పోలీసుల కథనం ప్రకారం, ఫిబ్రవరి 19న మృతుని తండ్రి పొతరబోయిన. నర్సయ్య అందించిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా, శివకుమార్ మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన దినేష్ ప్రస్తుతం ఎం.జి.ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖాజీపేట పోలీసులు సి ఆర్ .నెంబర్ 43/2026, అండర్ సెక్షన్ 194 బి.ఎన్.ఎస్.ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై బి.శివ తెలిపారు.

## చిట్ ఫండ్ పేరుతో రూ.5.29 లక్షల మోసం.

**శాయంపేట, ఫిబ్రవరి 19, (ప్రభాత వార్త)**

:మండలంలో చిట్ ఫండ్ పేరుతో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పలువురి వద్ద నుంచి సుమారు రూ.5.29 లక్షలు వసూలు చేసి మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీఐ పి. రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం, పత్తిపాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల కిషోర్ రెడ్డి అనే వ్యక్తి చిట్ ఫండ్ నిర్వహిస్తున్నట్లు చెప్పి డబ్బులు సేకరించాడు. కాలపరిమితి ముగిసినా డబ్బులు తిరిగి ఇవ్వకపోగా, అడిగిన వారికి బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసంలో ఆరేపల్లికి చెందిన గుండారపు కిరణ్ రెడ్డి రూ.2 లక్షలు చెల్లించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే కొత్త ఇంద్రసేనారెడ్డి, ప్రత్యూష, రాజు, స్వరూప, అఖిల్, పవన్ తదితరులు కూడా డబ్బులు చెల్లించి నష్టపోయినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై మోసం, బెదిరింపుల కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. మరెవరైనా ఇలాంటి మోసాలకు గురై ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అధిక వడ్డీ ఆశలకు లోనవకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



## ఆర్టీసీ రిటైర్డ్ డివిఎం వసంత్ కుమార్ రెడ్డికి కి ఘన సన్మానం

**ఫిబ్రవరి 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
ఆర్టీసీ వరంగల్ డివిఎంగా గతంలో పనిచేసి రిటైర్ అయిన వసంత కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం ఆయన సహచరులు హనుమకొండ లోని ఆయన నివాసంలో శాలువాలు, బొకేల తో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేశారు. వసంత కుమార్ రెడ్డి గతంలో వరంగల్ 2 డిపోలో డిపో మేనేజర్ గా అనేక సంవత్సరాలు పనిచేశారు. ఆయన వరంగల్ 2 డిపో మేనేజర్ గా ఉన్నప్పుడు అనేక మేడారం జాతరలు విజయవంతంగా చేసి ఆర్టీసీకి మంచి పేరు తీసుకొచ్చారు. అంతేగాక ఉద్యోగులందరితో కల గోల్పుగా కలిసిమెలిసి వుంటు మంచి పేరు తెచ్చుకున్నారు. ఆర్టీసీ కార్మికుల పట్ల తాను ఒక డిపో మేనేజర్ గా ఉన్న, లేద డివిఎంగా ఉన్న స్నేహభావంతో ఉంటూ అందరికీ సహకరించేవారు.



గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా తన సహ చెరులైన రిటైర్డ్ ఆర్టీసీ అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏవో కె వి సుబ్బారావు, రిటైర్డ్ ఈ ఈ భాస్కర్, రిటైర్డ్ డిఎం లు బి.ఎన్.రెడ్డి, వీరభద్రుడు, సదాశివరావు, లింగా చారి, నరసయ్య, పి రవీందర్ రావు తదితరులు ఆయనను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




## సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జేఎన్ఎస్ స్టేడియం సర్వం సిద్ధం

**ప్రభాతవార్త సుబేదారి:**
సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జేఎన్ఎస్ స్టేడియం సర్వం సిద్ధమైంది. ఈ నెల 20 నుంచి 23 తేదీ వరకు జరిగే ఈ పోటీలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వందలాది మంది క్రీడాకారులు పాల్గొననున్నారు.స్టేడియంలో ట్రాక్, ఫీల్డ్ ఈవెంట్ల ఏర్పాట్లు, ప్రేక్షకుల గ్యాలరీలు, తాగునీరు, లైటింగ్ తదితర సదుపాయాలను అధికారులు పూర్తిచేశామని, క్రీడాకారుల కోసం ప్రత్యేక వార్మప్ ఏరియా, మెడికల్ క్యాంప్, భద్రతా ఏర్పాట్లు కూడా చేపట్టామని హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు తగిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. క్రీడాకారులకు అత్యుత్తమ వేదిక కల్పించడం మా లక్ష్యం" అని తెలిపారు. పలు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. జిల్లాలో క్రీడా వాతావరణాన్ని పెంపొందించడంలో ఈ సీఎం కప్ కీలక పాత్ర పోషించనుంది. ఈ పోటీల విజయవంతమైన నిర్వహణతో హనుమకొండ క్రీడా రంగంలో మరోసారి ప్రత్యేక గుర్తింపు రానుందని అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు పోటీల ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు.

## పశ్చిమ వరంగల్‌లో మిన్నంటిన శివాజీ జయంతి ఉత్సవాలు

**ఫిబ్రవరి 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన"వీర శివాజీ యాత్ర"కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే అల్లుడు విష్ణు రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. చారిత్రక ప్రసిద్ధి గాంచిన వేయి స్తంభాల దేవాలయం వద్ద ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ అదాలత్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకుంది. ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్ నినాదాలతో ఉత్సాహన్ని ప్రదర్శించారు.ముగింపు కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ చరిత్రలో శివాజీ మహారాజ్ ఒక



ధృవతార అని, ఆయన స్థాపించిన స్వరాజ్య పరిపాలన, కనబరిచిన దేశభక్తి నేటి తరానికి మార్గదర్శకమని కొనియాడారు. యువత శివాజీ పరాక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో జరిగిన ఈ యాత్ర సర్వమత సమ్మేళనంగా నిలిచింది. అన్ని మతాలకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని యాత్రను విజయవంతం చేయడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది యువకులు పాల్గొన్నారు.

## మల్కపేటలో అనుమానాస్పద మృతి

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19**
మండలంలోని మల్కపేట గ్రామంలో అనుమానాస్పద రీతిలో కాలిన గాయాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది.సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం మల్కపేట గ్రామానికి చెందిన గుండెబోయిన కృష్ణమూర్తి (60) గురువారం రాత్రి ఇంట్లో భోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. అనంతరం మంచంతో సహా పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఆయన కనిపించాడు.ఈ విషయాన్ని గమనించిన కృష్ణమూర్తి తమ్ముళ్లు రవి, సారంగములు స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతిపై దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**కాజీపేట ఫిబ్రవరి19(ప్రభాత వార్త)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధిని పొందేందుకు మండలంలో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌చేయించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి బి.రవీందర్ సింగ్ అన్నారు.ఇందుకు మీసేవ లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర లాగిన్ చేసుకోవాలని చెప్పారు. దీని వల్ల కేంద్ర పథకాలతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కింద రైతులు లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ రంగం మొత్తం డిజిటలైజేషన్ చేయనున్న దృష్ట్యా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి. అందరూ రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు



ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని సూచించారు. కాజీపేట మండలంలోని కడిపికొండ,రాంపూర్ గ్రామాలలో పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్,నెంబర్,తీసుకొని,వచ్చినట్లయితే ఓటీపీలు ద్వారా సంబంధిత ఏఈఓ కి చెప్పే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తారు కావున రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి అన్నారు. వివరాలు కడిపికొండ, బట్టుపల్లి, కొత్తపల్లి, రైతులు భరత్ ఏఈఓ 8500076670 కి ఫోన్ చేయాలి, మడికొండ రెవెన్యూ రైతులు సంధ్య ఏఈఓ 7013466903 ఫోన్ చేయాలి అమ్మవారిపేట, రాంపూర్, తరాలపల్లి, రైతులు శ్వేత,7286956042 ఏఈఓ కి ఫోన్ చేయాలి. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి,మండల అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ విద్యార్థిని రాష్ట్రస్థాయి సీఎం కప్ కి ఎంపిక



**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**
సీఎం కప్పు రాష్ట్రస్థాయి పోటీలకు భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శ్రీవాణి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే జూనియర్ విభాగంలో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీఎం కప్ రెండవ ఎడిషన్ 2026 రాష్ట్రస్థాయి పోటీలకు కరాటే విభాగంలో శ్రీ వాణి ప్రాతినిధ్యం వహిస్తుంది అని తెలిపారు. అనంతరం ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, మండల ఎస్టీఎఫ్ సెక్రటరీ శ్యామ్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్, చంటి, పీఈటి శారద, కరాటే ఇన్స్ట్రక్టర్ రవళి, పాఠశాల బృందం, తదితరులు శ్రీవానికి అభినందనలు తెలిపారు.

## శివాజీ మహారాజ్ ప్రజల రక్షణే తన ధర్మంగా భావించారు

**ఎం.వి,సమత రాజు**

**కాజీపేట్ ఫిబ్రవరి19(ప్రభాత వార్త)**
శివాజీ మహారాజ్ ధైర్యానికి న్యాయానికి స్వాభిమానానికి ప్రతీక చిన్న వయసులోనే స్వరాజ్య స్వప్నం కన్నారు అనేక కష్టాలు సవాళ్లు ఎదురైనా ఆయన వెనక్కి తగ్గలేదు ప్రజల రక్షణే తన ధర్మంగా భావించారు మహిళల గౌరవం మతసహనం సమర్థమైన పరిపాలన ఇవన్నీ ఆయన గొప్పతనాన్ని చూపిస్తాయి.మనకు ఆయన జీవితం చెప్పే సందేశం, ఇలాంటి మహా నుభావుల నుండి ప్రేరణ తీసుకుని మనం కూడా ధైర్యంగా నిజాయితీగా ముందుకు వెళ్లాలి.జైహింద్ మాజీ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు.ఎం.వి,సమత రాజు అన్నారు.



## ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణాన్ని ప్రారంభించిన,కార్పొరేటర్,విజయ శ్రీ సయ్యద్ రజాలి

**కాజీపేట్ ఫిబ్రవరి19(ప్రభాత వార్త**



)పశ్చిమ నియోజకవర్గం 63వ డివిజన్లోని జూబ్లీ మార్కెట్ వడ్డెర బస్తి, ఎస్సీ కాలనీలో ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవానికి సొంత ఇల్లు కట్టియాలన్న దృఢమైన సంకల్పంతో ముఖ్యమంత్రి దగ్గర వివారించి ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేసుకొని వచ్చిన నాయిని.రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు మీ సేవలు ఈ నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేకుండా ఉండాలని కాలనీలలో మరింత అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని కార్పొరేటర్ కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,ఆరూరి సాంబయ్య, పర్వీన్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో మిన్నంటిన శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

**ఘనంగా బైక్ ర్యాలీ**

**నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు**

వర్ధన్నపేట/ఫిబ్రవరి 19 ప్రభాత వార్త



మరాఠా యోధుడు, హిందూ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ 396వ జయంతి వేడుకలు వర్ధన్నపేట పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని ఇల్లంద, కొత్తపల్లి,కట్ర్యాల, నల్లబెల్లి గ్రామాల్లో శివాజీ జయంతి ఉత్సవాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. గ్రామాల్లోని శివాజీ విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శివాజీ మహరాజ్ ధైర్యసాహసాలను స్మరిస్తూ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. శివాజీ ఆశయాలను కొనసాగిస్తూ, హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని నినదిస్తూ వర్ధన్నపేట పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డీజే చప్పుళ్ల, యువకుల కేరింతల మధ్య పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీ చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఈ ర్యాలీ ఇల్లంద గ్రామం వరకు కొనసాగింది. జై భవానీ.. జై శివాజీ అనే నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, ధర్మ రక్షణ కోసం శివాజీ చేసిన పోరాటం మరువలేనిదని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పూజారి రాజు, మణిదీప్, నాగార్జున, శేఖర్, దాసరి రాజు, ప్రవీణ్,కౌన్సిలర్లు వీరన్న, జ్యోతి నవీన్, తుమ్మల అరుణ శ్రీధర్,అంబేద్కర్ సంఘం నాయకులు తుమ్మల శ్రీధర్, బీజేపీ నాయకులు కొండేటి సత్యం, అడువ రాజు,రాము,పెండోట పవన్,సట్ల అనిల్, రాకేష్, కార్తీక్ యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు**

వర్ధన్నపేట/ఫిబ్రవరి 19 ప్రభాత వార్త



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎమ్ అండ్‌హెచ్‌ఓ) డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశించారు. గురువారం ఆయన వర్ధన్నపేటలోని ఏరియా ఆసుపత్రిని మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్2ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును, సంబంధిత రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి సంక్రమిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏరియా ఆసుపత్రిలో అందుతున్న సేవలపై డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రామ్మూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటినీ సర్వే చేయాలని, అనారోగ్య లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే వైద్యాధికారుల వద్దకు పంపాలని ఆదేశించారు. సకాలంలో పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయాన్ని తప్పించవచ్చని పేర్కొన్నారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి ఒక్కరూ తమ విధుల్లో క్రమశిక్షణ పాటించాలని, విధి నిర్వహణలో నిరక్ష ్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా ఆరోగ్య సూత్రాలను పాటించాలని, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని కోరారు. ఆరోగ్య విద్యపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రామ్మూర్తి, రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర, సి.సి. నాగరాజు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్‌ను కలిసిన వరంగల్ దివ్యాంగులు

**హైడ్రా కమీషనర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ**

వరంగల్ సిటి ఫిబ్రవరి19 ప్రభాతవార్త



వరంగల్ పట్టణంలోని స్వేచ్ఛ వికలాంగుల కమిటీ ప్రతినిధులు హైడ్రా కమీషనర్ ఎవి రంగనాథ్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లో కబ్జాదారుల భరతం పట్టి ప్రభుత్వ భూములు కాపాడిన విధానం పై హర్షం వ్యక్తం చేశారు. హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఒక సాహసోపేత నిర్ణయం అయితే,దానికి కమిషనర్ గా మిమ్ములను నియమించడం మరింత అభినందించదగ్గ విషయమని కొనియాడారు. వరంగల్ పట్టణానికి హైడ్రా రావాలని చెరువులు,కాలువలు, రహదారులు,పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను పరిరక్షి ంచాలని వికలాంగులు విజ్ఞప్తి చేశారు. స్వేచ్ఛ వికలాంగుల కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ వికలాంగుల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అసద్,ప్రధాన కార్యదర్శి తవుడిశెట్టి జ్యోతి,వైస్ ప్రెసిడెంట్ బొళ్లం చైతన్య, ట్రెజరర్ శర్ల శివతేజ, పలువురు కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చెరబండరాజు కాలనీ కి నీరు పునరుద్ధరించాలి

**మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఆదేశాలు**

వరంగల్ సిటి ఫిబ్రవరి19 ప్రభాతవార్త



చెరబండ రాజు నగర్‌లోని 30 మంది షెడ్యూల్డ్ కులాల నివాసితుల ఫిర్యాదుల మేరకు తెలంగాణ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఎస్ అర్ నెం. 593 మరియు 663లో మధ్యంతర సిఫార్సులను జారీ చేసింది. చెల్లుబాటు అయ్యే ఇంటి స్థలాల పట్టాలు కలిగి ఉన్నప్పటికీ, తాగునీటి సరఫరాను చట్టవిరుద్ధంగా నిలిపివేయడం, ఇండ్లు కూల్చివేత బెదిరింపులు, కుల ఆధారిత వివక్షను చూపిస్తున్న విషయాన్ని ఫిర్యాదు దారులు ఆరోపించారు. అటువంటి చర్యలు సమానత్వం, గౌరవంగా జీవించే హక్కు యొక్క రాజ్యాంగ హామీలను ఉల్లంఘిస్తున్నాయని గమనించిన కమిషన్,జిల్లా కలెక్టర్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్ అధికారులను ఆదేశాలు జారీ చేసింది. నీరు ,విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని, నివాస గృహాలను బలవంతపు తొలగింపు చర్యలకు దూరంగా ఉండాలని తెల్పారు. కుల ఆధారిత బెదిరింపులను నిరోధించాలని, నివాసితులకు రక్షణ కల్పించాలని వరంగల్ సిపి కి సూచించారు. తెలంగాణ ప్రధాన కార్యదర్శి,డిజిపి సమ్మతి పర్యవేక్షి ంచాలని కోరారు. సంబంధిత అధికారుల నుండి నివేదికలను బాధితుల ఫిర్యాదును పోస్ట్ ద్వారా అందించారు. ఎంఎల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,దాస్యం వినయ్ భాస్కర్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,న్యాయవాది వేణుగోపాల్ రావు,బాలు, లీగల్ సెల్ విశ్వేశ్వర్ లకు కమిషన్ ముందు సమర్పించారు.




# నల్లబెల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**శివాజీ ఆశయాలను యువత కొనసాగించాలి**

**జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్**

వర్ధన్నపేట/ఫిబ్రవరి 19 ఫిబ్రవరి ప్రభాత వార్త



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలో భారీ శోభయాత్ర, బైక్ ర్యాలీని చేపట్టారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యువత ఐక్యతను చాటేలా గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకుల జై శివాజీ నినాదాలతో గ్రామం మారుమోగింది. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర నేటి యువతకు తెలిపారు. అతి చిన్న వయసులోనే యుద్ధ విద్యలు నేర్చుకుని, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా యోధుడు శివాజీ అని పేర్కొన్నారు. తన తల్లి జిజియాబాయి ఆశయాలకు అనుగుణంగా, ధర్మాన్ని రక్షి ంచేందుకు హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. శివాజీ చూపిన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి, సామాజిక ఐక్యతకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ వాహిని కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిధులు,యువకులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో చత్రపతి జయంతి వేడుకలు

**శివాజీ విగ్రహానికి పూలమాల వేసిన బక్కి రంజిత్**

వరంగల్ సిటి ఫిబ్రవరి19 ప్రభాతవార్త

వరంగల్ నగరం లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. భారతమాత ముద్దుబిడ్డ,మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా 42వ డివిజన్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకుడు,హిందూ సామ్రాట్,గెరిల్లా యోధుడు శివాజీ మహారాజ్ అని అన్నారు. శివాజీ మహారాజ్ జీవితం భావితరాలకు మార్గదర్శకమని తెలిపారు. భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్త్రీలను గౌరవించి,హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్,41వ డివిజన్ అధ్యక్షుడు కర్నే వాసుదేవ్, నాయకులు ఆరె కార్తీక్, నాగరాజు, దారబోయిన అనిల్, హిందూ బంధువులు వలపదాసు కృష్ణ, బిట్టు,రావుల మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మల చెంతనే చిన్నారులు..!!

**- కలెక్టరేట్‌లో శిశు సంరక్షణ కేంద్రం**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

చిన్నపిల్లలు ఉన్న మహిళలు ఆఫీసులకి వెళ్లాలంటే తమ పిల్లల్ని నెలకు వేలరూపాయలను ఖర్చు చేస్తూ డే కేర్ సెంటర్‌లో వదిలివెళ్లడం మనం చూస్తూనే ఉంటాం...అంతా ఖర్చు చేసిన కూడా అక్కడ తమపిల్లలు ఎలాఉన్నారో అని అమ్మ మనసు టెన్షన్ పడక తప్పదు..మరికొంత మంది మహిళాఉద్యోగులు తమ పిల్లలను అమ్మమ్మ, నానమ్మ దగ్గర వదిలి రావడం తప్పని



పరిస్థితి.విధుల్లో నిమగ్నం అయినప్పటికీ పాపం ఆతల్లి మనసు తమ చిన్నారి మీదకు లాగకుండా ఉండదు...ఆలాంటి తల్లుల బాధను తీర్చాలని... వారు పని చేస్తున్న ఆఫీస్‌లోనే తమ బిడ్డలను చూసుకునే వెసులుబాటు కల్పించాలన్న కలెక్టర్ ఆలోచనవల్ల కార్పొరేట్‌స్థాయిలో ఉన్న ఈ



అవకాశం ఇప్పుడు జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల్లో విధులు నిర్వహించే మహిళా ఉద్యోగులకు కూడా లభించింది.5సంవత్సరాల వయస్సులోపు ఉన్న పిల్లలను మహిళా ఉద్యోగులు ఆఫీస్‌కి వచ్చేటప్పుడు తమతో పాటు తమ చిన్నారులని కూడా తీసుకవచ్చి వారిని సంరక్షించేందుకు కలెక్టరెట్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్ లోని బి4లో శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిశు సంరక్షణ కేంద్రాన్ని డీసీపీ రాజ మహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు.అనంతరం కేంద్రంలో చిన్నారులు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన అట వస్తువుల పరికరాల్లో చిన్నారులు సంతోషంగా ఆడటం చూసి కలెక్టర్, డీసీపీ సంతోషాన్ని వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ చిన్న పిల్లలు ఉన్న మహిళా ఉద్యోగులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పిల్లలు ఆడుకునే ఆటవస్తువులని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా పెట్టాలని, చిన్నారులని జాగ్రత్తగా చూసుకోవాలని మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు.ఆట వస్తువులతో పాటు చిన్నారులు ఏదైనా నేర్చుకునేలా బొమ్మల పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్, డ్రాయింగ్స్ వస్తువులు మొదలైన వాటిని కూడా కేంద్రంలో అందుబాటులో పెట్టాలన్నారు. తమ పిల్లలకోసం ఇంతగా అలోచించి మేము పనిచేసే చోటవద్దనే మా చిన్న పిల్లలు కూడా ఉండేలా వారికోసం ఈ



కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్‌కి మహిళా ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఎలా ఉన్నారో అనే టెన్షన్ ఇక నుండి ఉండదని మహిళా ఉద్యోగులు తమ సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీడబ్ల్యుఓ కోదండరాములు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగ అభివృద్ధి పథకాలపై సమగ్ర సమీక్ష

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో వ్యవసాయ రంగఅభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, రైతులకు సకాలంలో సేవలందింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం వ్యవసాయశాఖ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శాఖ చేపడుతున్న పలు కీలక కార్యక్రమాల ప్రగతిని వివరంగా పరిశీలించి, లక్ష్యాల సాధనలో మరింతవేగం పెంచాలని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.జిల్లాలో అమలు చేస్తున్న వివిధ పథకాలలో కొన్ని కార్యక్రమాల్లో పురోగతి తక్కువగా ఉన్నదని గుర్తించిన కలెక్టర్, సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో గ్రామస్థాయి వరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంకింద జిల్లాకు కేటాయించిన నిధులను ఈ నెలాఖరులోపు అర్హులైన రైతులకు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారుల



ఎంపిక, ఆన్‌లైన్ నమోదు, పరిశీలన, ఆమోదం వంటి ప్రక్రియలు వేగవంతం చేసి రైతులకు యాంత్రీకరణ పరికరాలు అందేలా చూడాలని తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో ప్రస్తుతం 60శాతం మాత్రమే పూర్తయినందున మిగిలిన రైతుల నమోదు కార్యక్రమాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి, గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతీ అర్హత రైతు రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమన్వయం చేసుకుని వందశాతం నమోదు లక్ష్యంగా పనిచేయాలని కోరారు.అదేవిధంగా పంటల నమోదు రైతు బీమాపథకాలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ధృవీకరణలు, సవరణలు వంటి పనులను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు పొందేలా ప్రక్రియను సరళీకృతంచేసి పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు.ముఖ్యంగా వ్యవసాయశాఖ అధికారులు గ్రామస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు సమయానుకూల సలహాలు, సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎరువుల వినియోగం, పంటల రక్షణ, నీటి నిర్వహణ, యాంత్రీకరణ, సేంద్రియ పద్ధతులు వంటి అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన ప్రతి రైతుకు చేరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం ముగింపులో కలెక్టర్‌ప్రతి అంశంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వారానికోసారి పురోగతి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

# మిస్టర్ తెలంగాణ టైటిల్ సాధించిన స్వామి జిమ్‌సెంటర్ శిష్యులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

హైదరాబాద్‌లో నిర్వహించిన మిస్టర్ తెలంగాణ టైటిల్‌లో జనగామలోని స్వామి జిమ్‌సెంటర్‌లో శిక్షణ పొందుతున్న శిష్యులు జూనియర్, సీనియర్ బాడీ బిల్డింగ్‌లో తమ ప్రతిభను చాటుకున్నారని స్వామి జిమ్‌సెంటర్ ట్రైనర్ స్వామి తెలిపారు. గురువారం స్వామి శిక్షణలో గెలుపొందిన ఎం.ధనుష్; రాబర్ట్‌రోషన్, వేణుగోపాల్‌లను ఘనంగా సన్మానించారు. జిమ్‌సెంటర్ ట్రైనర్ స్వామి మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించిన మిస్టర్ తెలంగాణ టైటిల్‌లో జూనియర్ బాడీ బిల్డింగ్ 60 -



70కేజీల విభాగం లో ఎం.ధనుష్ ద్వితీయస్థానం సాధించి తన పట్టుదల, కఠోర సాధనకు తగిన ఫలితం అందుకోగా, రాబర్ట్ రోషన్ మూడవ స్థానం సాధించి అద్భుతమైన ఫిజిక్, కృషితో అందరిని ఆకట్టుకున్నారు. సీనియర్ బాడీ బిల్డింగ్ 50-60కేజీల విభాగంలో వేణుగోపాల్ మూడవ స్థానం సాధించి అనుభవం, పట్టుదలతో



నిరంతర సాధనకు ప్రతీకగా నిలిచారన్నారు. ఈ విజయాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గురువు ఇచ్చిన మార్గదర్శకత్వం, కష్టపడి చేసిన సాధన, లక్ష్యంమీద ఉన్న అచంచల నమ్మకం కలిసి సాధించిన ఘన విజయాలని తెలిపారు.

## జనగామ వార్త



# సీఎం కప్ రాష్ట్రస్థాయికి ఎంపికైన గిరిజన విద్యార్థులు



**జనగామ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాస్థాయి సి.ఎం.కప్ వాలీబాల్ క్రీడలు ఈనెల 13న జనగామ మినీస్టేడియంలో నిర్వహించగా క్రీడల్లో జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాటోత్ లచ్చిరాం తెలిపారు. ఈసందర్భంగా సీఎం కప్ రాష్ట్రాయిలోడి.గౌతమ్ (8వ తరగతి), కె.సుశాంత్ (9వ తరగతి), బి. అరుణ్ (8వ తరగతి), జె. ప్రవీణ్ (8వ తరగతి) వాలీబాల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి ప్రథమ స్థానం సాధించి, మంచి ప్రతిభను కనపరచి ఈనెల 20నుండి 23వరకు హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాటోత్ లచ్చిరామ్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సమర్థవంతమైన శిక్షణ అందించిన పి.డి. జె. ఉపేందర్ ని, పాఠశాల హెచ్.డబ్ల్యూ.ఓ. బి. హరిచంద్ ని, సీనియర్ ఉపాధ్యాయులు బి.జయరాం, ఉపాధ్యాయులు రాము, రాజయ్య, శత్రు, పరమేశ్వర్, స్వరూప, కవిత, సారయ్య, రవి తదితరులు అభినందించారు.

# యువతకు స్ఫూర్తి ఛత్రపతి శివాజీ

## - సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్



**కొడకండ్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

ఛత్రపతి శివాజీ మహారాజ్ యువతకు స్ఫూర్తిఅని కొడకండ్ల గ్రామసర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. శివాజీ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన శోభాయాత్రను ఆమె జెండాఊపి ప్రారంభించారు. పాపన్న చౌరస్తా నుండి ప్రారంభమైన శోభాయాత్ర అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు వందలాది మందితో పెద్దఎత్తున వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణకోసం, మొఘల్ చక్రవర్తులపై వీరోచితంగా పోరాడిన పోరాట పటిమను, మొక్కవోని ధైర్యాన్ని, అచంచల దేశభక్తిని గుర్తు చేశారు. బానిస సంకెళ్ళ విముక్తి కోసం స్వతంత్ర స్వపరిపాలన కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. దైవభక్తి, దేశభక్తి, తల్లిదండ్రులపైన గౌరవంతో యువకులు ఉండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ఎదగాలని సూచించారు. గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు అన్నివిధాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్, ఏఎంసీ మాజీ చైర్మెన్ పేరంరాము, షన్న, కోటేశ్వర్‌రావు, వార్డ్‌సభ్యులు, నాయకులు దూలంనరేష్, కృపాకర్, రాజు, విశ్వాస్‌చారి, ఉపేందర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలి

నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ జిల్లా అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి అన్నారు. స్థానిక నర్సంపేటలోని ఫారెస్ట్ జూనియర్ అసిస్టెంట్ అధికారైన బి సుజాతకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవిని ఆధారంగా మలుచుకొని జీవనాన్ని కొనసాగిస్తున్న గిరిజనులు గిరిజనేతరులు తునికాకుపై ఆధారపడి అనేక దశబ్దాలుగా తునికాకు ఏరుతున్న పరిస్థితి ఉందన్నారు.. వేసవికాలం పండగ భావించి అడవికి పోయి చెట్టు అనక పుట్టానకా తిరుగుతూ ఆకును సేకరించడం జరుగుతుందన్నారు. ఆకు ఏపుగా రావడానికి ముందు ప్రూవ్నింగ్ పనులు చేపట్టే స్థానిక ఫారెస్ట్



ఆఫీసర్లు, స్థానిక యంత్రాంగం ప్రూనింగ్ పనులను చేపంచాల్సిన బాధ్యత తమరికి ఉందన్నారు. కానీ నల్లబెల్లి ఖానాపురం వంటి అడవికి అనుకొని ఉన్న గ్రామాలకు ఇప్పటివరకు కూడా ప్రూనింగ్ పనులు చేపట్టకపోవడంతో ఆకు ఏపుగా రాకపోవడం వలన టెండర్స్ వేసే కాంట్రాక్టర్స్ వేయకపోవడం ద్వారా సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఏజెన్సీ ప్రాంతాల ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ సంయుక్తంగా డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా ప్రూవ్నింగ్ పనులు ఏజెన్సీ ప్రాంతాలలో వెంటనే చేపట్టి ఆకు కోయటానికి వెళ్లిన వారికి వన్యప్రాణుల నుండి దాడికి గురైన వారికి ఐదు లక్షల వరకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ప్రతి తునికాకు కట్టకి ..5 చొప్పున వారికి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐఎంఎస్ డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐ ఎఫ్ టు యు డివిజన్ డివిజన్ కార్యదర్శి ప్రదీప్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు బుర్రి వీరస్వామి, సాంబయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల్లో కార్మికులకు సమాన వేతనం చెల్లించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

విలీన గ్రామాల కార్మికులను మున్సిపాలిటీ కార్మికులుగా గుర్తించి, మున్సిపాలిటీ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలతో పాటు చెల్లించాలని 10 వార్డ్ కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు, విలీన గ్రామాల కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా 10 వార్డ్ కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 2025 ఫిబ్రవరి 6 తేదీన 8 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుండి నర్సంపేట మున్సిపాలిటీ విలీనమైన 8 గ్రామల కార్మికులు 36 మంది గత సంవత్సర కాలంగా నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్నారు, విలీనం చేసిన 8 గ్రామల కార్మికులకు మున్సిపాలిటీ కార్మికులకు చెల్లిస్తున్న



16,600 వేతనాన్ని చెల్లించపోవడం దారుణమని అన్నారు, గత సంవత్సరం కాలంగా చేస్తున్నది మున్సిపాలిటీ పని అయినప్పటికీ మున్సిపాలిటీ కార్మికులగా గుర్తించకుండా పంచాయతీ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు చెల్లించడం అన్యాయమని అన్నారు, ఈ సమస్యను పరిష్కరించాలని 36 మంది కార్మికులు అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వివరించడం సరికాదని అన్నారు. కొంతమంది మున్సిపాలిటీ అధికారులు మీకు జీతాలు పెంచే ప్రయత్నం చేస్తానని కార్మికుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు ఇప్పటికైనా విలీన గ్రామాల కార్మికులను మున్సిపాలిటీ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నటువంటి కార్మికులకు 16600 జీతాన్ని అమలు చేయాలని మున్సిపాలిటీ కార్మికులు ఏ విధమైనటువంటి సౌకర్యాలు ఉన్నాయో అవి కచ్చితంగా వీరికి అమలు చేయాలని లేకపోతే కార్మికులను సమీకరించి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు, ఎండీ యాకుబ్, నర్రా కృష్ణ, కొర్ర వీరన్న, నల్ల మహేందర్, ముత్తినేని రమేష్, పోలబోయిన శ్రీను, బొల్ల పరాశరములు, కల్వచర్ల రమణాచారి, జెట్టబోయిన మల్లయ్య కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అవమానంతో పార్టీ మార్పు

## -మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అవమానం భరించలేకనే పార్టీ మారుతున్నట్లు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేము బిఆర్ఎస్ పార్టీకి,18వ వార్డు ప్రజలకు నిరంతరం సేవలు అందించడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగా మున్సిపల్ ఎన్నికలో 18వ వార్డు కౌన్సిలర్ సీటు మాకు కేటాయించాలని పలుమార్లు మాజీ ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లడం జరిగింది అని అన్నారు. ఒక రోజు ఎన్జీవోస్ కాలనీ పెద్దలను మాజీ



ఎమ్మెల్యే దగ్గరికి తీసుకువెళ్లగా వారి అందరి సమక్షంలోనే మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ చేస్తే ఓట్లు పడతాయా,ప్రజల కాళ్లు మొక్కుతే ఓట్లు పడతాయని మమ్మల్ని కించపరిచే విధంగా మాట్లాడడం జరిగింది అని తెలిపారు. ఆయన కానీ మరుసటి మరోసారి మాజీ ఎమ్మెల్యే గ్రీన్ రిసార్ట్లో ఉండగా వారిని కలవడానికి మా కుటుంబ సభ్యులం కలిసి వెళ్లడం జరిగింది అని, మాజీ ఎమ్మెల్యేను కలిసిన తరుణంలో పక్కన తక్కలపల్లి రవీందర్ రావు,మాజీ ఎమ్మెల్యే పిప రాజు ఉన్నారు వారి సమక్షంలో మాకు ఎలాగైనా టికెట్ కేటాయించాలని మా కుటుంబ సభ్యులం వారి కాళ్ళ మీద పడ్డామని అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంటనే గన్ మెన్ పరమేష్ ను పిలిపించి ఇలాంటి వాడిని లోపలికి ఎందుకు పంపించావ్..మరోసారి వీళ్ళు వస్తే లోపలికి పంపించకు అని గన్ మెన్ ను హెచ్చరించడం జరిగింది అన్నారు. ఆయన కానీ జరిగిన అవమానాన్ని భరించి,బాధను దిగమింగు కొని అదే రోజు సాయంత్రం మరోసారి కలవడానికి వెళ్లగా వారు వస్తే లోపలికి పంపించద్దని చెప్పగా వారిని నేను కలవను అని చెప్పాడన్నారు.ఇలా ఎన్నోసార్లు అవమానాలకు గురైయ్యమని ఇక ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా మీద దుష్ప్రచారలు మానుకోవాలని అన్నారు.

# కోతుల దాడిలో బాలికకు గాయాలు

నల్లబెల్లి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త

కోతుల దాడిలో బాలికకు గాయాలైన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన పిట్టల రమేష్ (పాముల) కూతురు సునయన ఉదయాన్నే దంత దవనం చేసుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా వచ్చిన కోతుల గుంపు ఆ బాలికను భయభ్రాంతులకు గురిచేశాయి. పరుగులు తీసిన బాలికను కోతి ఎడమ తొడపై కరవడంతో కింద పడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తము ఆసుపత్రికి తరలించారు.రోజు ఏదో ఒకచోట కోతుల దాడిలో గాయాల పాల అవడమే కాక ప్రాణాల మీదికి తెచ్చుకునే పరిస్థితి నెలకొందని ఈ సంఘటనతో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు కోతుల బారి నుండి తమను కాపాడాలని సంబంధిత శాఖ అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నర్సంపేట వార్త

## శివాజీ జీవితం ఎంతో ఆదర్శ ప్రాయం



నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

చత్రపతి శివాజీ గొప్ప పోరాట యోడుడే కాకుండా ఆయన భారరతీయ సామాజిక ముఖ చిత్రాన్ని మార్చిన ఓ గొప్ప విప్లవ కారుడిగా చరిత్రలో నిలిచిపోయారని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ఇటీవల నూతనంగా ఎన్నికైన చైర్మన్ లక్ష్మిరామానంద్‌ను ఘనంగా సన్మానించారు. సేవే లక్ష్యంగా పనిచేస్తానని, నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.వనజ, డా.రాజేశ్వర్‌రెడ్డి ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు, కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల లక్ష్మిప్రసన్న, శ్రీనివాస్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన సదస్సు



నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో గురువారం మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న హోలిస్టిక్ వెల్ బీయింగ్ అండ్ న్యూట్రిషన్ సర్టిఫికెట్ కోర్సు కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ ఆరోగ్యము సానుకూల జీవన విధానం అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ కోర్స్ విద్యార్థుల జీవితాలలో విలువైన మార్పులకు దారితీస్తుందని విద్యతో పాటు జీవన నైపుణ్యాలు కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సామాజిక కార్యకర్త డాక్టర్ అనిత రెడ్డి హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. డాక్టర్ కే. అనిత రెడ్డి మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం, మానసిక సమతుల్యత, సమతుల ఆహారం, సానుకూల ఆలోచనా విధానం మరియు క్రమబద్ధమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. నేటి యువత ఒత్తిడులను అధిగమించాలంటే సానుకూల దృక్పథం, సమయపాలన, ధ్యానం, వ్యాయామం వంటి అలవాట్లు పెంపొందిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ ఎస్ .రజిత మహిళా సాధికారిక విభాగం సభ్యులు ఆర్ .రుద్రాణి, డాక్టర్ బి. గాయత్రి ,ఆర్.మాధవి,దివ్య, స్వప్న,డా. సత్యనారాయణ, రహీముద్దీన్, డా. సోమయ్య, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 22న గురుకుల ప్రవేశపరీక్ష

చెన్నారావుపేట,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త

గురుకులాల్లో చేరేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేటలో కొనసాగే దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ జి జయలక్ష్మీ తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి,ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కి కామన్ ఎంట్రన్స్ ఉంటుందన్నారు. గురుకులాల్లో ప్రవేశాల కోసం పరీక్ష వ్రాసే విద్యార్థులు అందరు హాల్ టికెట్ వెంటనే డౌన్లోడ్ చేసుకొని ప్రధానోపాధ్యాయుల చేత ఫోటో అటెస్టేషన్ చేయించుకోవాలన్నారు. అలాగే 2025-26 విద్యాసంవత్సరానికి సంబందించిన బోనఫైడ్ సర్టిఫికెట్,బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్, వాటర్ బాటిల్,ఎగ్జామ్ ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని ఉదయం 10 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

# కొడవటంచ ఆలయం అద్భుతంగా ఉంది

## వరంగల్ ఎంపీ కడియం కావ్య

**రేగొండ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

పొడవటంచ శ్రీ లక్ష్మీ ౖమనరసింహస్వామి ఆలయం అద్భుతంగా నిర్మిస్తున్నారని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. లక్ష్మీ ౖమనరసింహస్వామి పున ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి, ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. ఆలయ అర్చకులు బాలాయలంలో ఉన్న లక్ష్మీ ౖమనరసింహస్వామి వద్దకు ఎంపీ



కడియం కావ్య, ఎర్రబెల్లి స్వర్ణ లను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆలయ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. కొడవటంచ ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. వారి వెంట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చైర్మన్ నాయనేని సంపత్ రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్, మార్కెట్ కమిటీ జిల్లా చైర్మన్ గుటోజు కిష్టయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, నాయకులు మోడం ఉమేష్ గౌడ్, పున్నం రవి, కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, భక్తులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**చిట్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరెకుల సంఘం అధ్యక్షుడు లాండే సాంబశివరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మార్కెట్ సమీపంలో ఉన్న చత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిట్యాల మండల కమిటీ గౌరవ అధ్యక్షుడు కుసుంబ రాజేశ్వరరావు , రాజు, ఉపాధ్యక్షుడు గుండెకారి రాజేష్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి రమేష్, సహాయ కార్యదర్శి కుసుంబ సాంబయ్య, కోశాధికారి పెండ్యాల రాజేందర్, కార్యవర్గ సభ్యులు లటికే రవీందర్, మోర్తాల రాజేందర్, రఘుపతి, శ్రీనివాస్, సాంబయ్య, దేవేందర్, నర్సింగరావు, లాండే శివాజీ, లింగారావు, నగేష్, రంపిస రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**చిట్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ హిందూ స్వరాజ్య స్థాపన కోసం పోరాటాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప మహనీయుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. మొగలుల తలలు వంచి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేశారు. పరిపాలన అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేస్తూ, దేశ సంస్కృతిని కాపాడడంలో చత్రపతి శివాజీ ముందుండేవారని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా మండల నాయకులు మైదం శ్రీకాంత్, మండ ల మొగిలి ,నల్ల శ్రీనివాస్ రెడ్డి, వల్లాల ప్రవీణ్ కుమార్, కెంసారపు ప్రభాకర్, రాజకుమార్ , గొర్రె అనిల్, వెంకటేశ్వర్లు, కదం రాజు, అశోక్ చారి, రాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:**



మండల కేంద్రంతో పాటు గుండ్లకర్తి, కోర్కికాల, గణేష్పల్లి గ్రామాల్లో చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలను గురువారం ఆరె కులస్థులు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్చేసి బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆరె కులస్థులు మాట్లాడుతూ చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అరె కులసంఘం నాయకులు మోటె శ్రీధర్, మోటె దర్మారావు, జమలాపురం లక్ష్మణావు, కరాబు మలహల్రావు, జనార్ధన్, చందర్రావు, యుగేందర్, రామారావు, యువరాజు శివాజీ, రాజలింగం, నేతాజీ, మహిపాల్, శ్రీధర్, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:**



మండలంలోని వేములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోవ తరగతి చదువుతున్న పెంట వైష్ణవి ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగిన ఖోఖో పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఆరెల్లి రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు పోచంపల్లి మమత, ఉప సర్పంచ్ కొత్తూరు శంకర్, వార్డు మెంబర్లు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు పాఠశాల ఉపాధ్యాయులు, రవీందర్, రాజు, యుగేంధర్, పాషా, రవీందర్ రెడ్డి, రవీందర్, మార్కండేయ, మోనిక అభినందించారు . ఈ నెల 20 నుండి 23 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నల్గొండలో జరుగనున్నాయని ప్రతిభను కనబరిచి పతకం సాధిస్తాననే ఆశాభావాన్ని వైష్ణవి వ్యక్తం చేశారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:**



మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన మంద రాజేందర్ చెందిన ఎద్దు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం మంద రాజేందర్ చెందిన ఎద్దును కోటంలో కట్టివేయగా సుమారుగా ఉదయం 5 గంటల సమయం తన కొట్టంలో అమర్చిన ఫ్యాన్ విద్యుత్ వైర్లు తెగిపోయి ఆ వైర్లు ఎద్దుకు తగిలి విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ. 80 వేల ఉంటుందన్నారు. ఎద్దు మృతి చెందగా పశు వైద్యాధికారి డాక్టర్ గుత్తికొండ రాకేష్ శర్మ సంఘటన స్థలానికి చేరుకొని, ఎద్దు మృతి చెందిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**రేగొండ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



మండలం లోని కొడవటంచ లక్ష్మీ ౖమ నరసింహస్వామి పున ప్రతిష్టాపన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. గురువారం ఎమ్మెల్యే నాగరాజు సతి సమేతంగా కొడవటంచ లక్ష్మీ ౖమనరసింహస్వామి ఆలయానికి చేరుకొని నూతనంగా నిర్మించిన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజు కుటుంబాన్ని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాగరాజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు లు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ జిల్లా చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్, ఆలయ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలకవర్గం

## కొడవటంచ ఆలయ చైర్మన్ గా నాయినేని సంపత్ రావు

**రేగొండ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



కొడవటంచ శ్రీ లక్ష్మీ ౖమనరసింహస్వామి ఆలయ నూతన పాలకవర్గం కొలువుదీరింది. 14 మంది ఆలయ ధర్మకర్తల కమిటీని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నియమించారు. గురువారం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై నూతన పాలకవర్గాన్ని సన్మానించి, ప్రమాణ స్వీకారం చేయించారు. 14 మంది సభ్యులతో కూడిన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి సభ్యులలో ఒకరైన కొడవటంచ గ్రామానికి చెందిన ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావును చైర్మన్ గా ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు మాట్లాడుతూ లక్ష్మి ౖమ నరసింహ స్వామి కి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 12 కోట్ల 15 లక్షలతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టినప్పటి నుండి ఇక్కడే ఉండే పనులు చూస్తున్నానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి కొడవటంచ గ్రామ ప్రజలు రుణపడి ఉన్నారని తెలిపారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. తెలంగాణలో మరో యాదాద్రి లా కొడవటంచ ఆలయాన్ని



అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 12 కోట్ల 15 లక్షలతో ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశామని త ా లి ఎ ా ం ్ ు . లక్ష్మీ ౖమనరసింహస్వామి పున ప్రతిష్టాపన కార్యక్రమానికి మంత్రులు, రాష్ట్ర స్థాయి అధికారులు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, మాజీ జడ్పీ చైర్మన్ సాంబార్ సమ్మారావు, మార్కెట్ కమిటీ జిల్లా చైర్మన్ గుటోజు కిష్టయ్య, నాయకులు మోడం ఉమేష్ గౌడ్, పున్నమి రవి, మటిక సంతోష్, ప్రసాదరావు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఓ దీపిక అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్‌లతో పాటు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా 82మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకొచ్చే విధంగా కృషిచేస్తామని తెలిపారు. అనంతరం గంధంపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ ఖాన్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరై ఆశీర్వదించారు. ఎమ్మెల్యే, సర్పంచ్‌లను మహ్మద్‌ఖాన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు రావి వీరభద్రరావు, సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, దార రఘుపతి, కొండ సంతోష్, పుల్లయ్య, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**బయ్యారం,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు కళ్యాణ్ కాలేయ సంబందిత వ్యాదితో గత నెల 26మృతిచెందగా గురువారం కొత్తపేట గ్రామ పంచాయతీలో అన్నపూర్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. ఎమ్మెల్యే రాకతో అన్నపూర్ణ కన్నీటి పర్యాంతం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని తన ప్రగాడసానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు భూక్య ప్రవీణ్‌నాయక్, సపావత్ రాందాస్‌నాయక్ ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

**మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజివి తెలిపారు. వారు తెలిపిన వివరాల వివరాల ప్రకారం అనంతరం, పెద్దతండా, సీరోలు మండలంలోని తాళ్ల సంకీస, వస్రాంతండా, మన్నెగూడెం, కొత్తతండాలో మహబూబాబాద్ ఎక్సైస్ స్టేషన్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటిఎఫ్‌మహబూబాబాద్, ఎస్‌టిఎఫ్ హైద్రాబాద్ టీంలు సంయుక్తంగా సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, తదుపరి సంబందిత తహశీల్దారు ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. 19లీటర్ల సారాయి, 50కిలోల బెల్లం, 30కిలోల పటిక స్వాదీనం చేసుకొని 600లీటర్ల బెల్లం పానకాన్ని ద్వసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో బిక్షారెడ్డి, అశోక్ కుమార్, ఎస్సైలు బాలరాజు, శిరీష, పోలీస్ కానిస్టేబుళ్లు వెంకన్న, నర్సింహారావు, ఇబ్రహీం, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ట్రైనీ ఎస్సై శరీస్‌లు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

**-19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్‌కు సన్మానం**

**మహబూబాబాద్ టౌన్,పిబ్రవరి19,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపాలిటి ఎన్నికల్లో 19వ వార్డు కౌన్సిలర్‌గా చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ విజయం సాదించిన విషయం విదితమే. ఈ మేరకు గురువారం పట్టణంలోని స్థానిక సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వందనం కమల్‌కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 19వ వార్డును అభివృద్ధిపథంలో నడిపిస్తూ ఇలాంటి పదవులు మరెన్నో అదిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంద్రప్రకాష్, ట్రెజరర్ రామకృష్ణ, సభ్యులు ఫణికుమార్, నారాయణ, రాజగోపాల్, రవీంద్రగుప్తా, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంక్షేమ పథకాలపై సమీక్ష

**-జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలోని రైతువేధికలో వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులకు డివిజన్‌లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత పాల్గొని మాట్లాడుతూ రైతుభీమా, ఫార్మర్ రిజిస్ట్రేషన్, పిఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ పథకాలపై మండలాల వారిగా సమీక్షించారు. రైతు వేధిక కార్యాలయాల నిర్వహణ, డిజిటల్ క్రాప్‌బుకింగ్, అమలు తీరు, యారియా యాపన అమలు విధానంపై సమీక్షించారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో తిరుపతిరెడ్డి, టెక్నికల్ ఏడిఏ మురళి, ఏవో జావెద్, కార్తీక్, వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## హైమాగార్డెన్ అభివృద్ధి నా బాధ్యత

**-మున్సిపల్ చైర్మన్ జ్యోతిరమేష్**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**



మహబూ బాబాద్ మున్సిపాలిటిలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో చైర్మన్‌గా జ్యోతి రమేష్, 19వ వార్డు కౌన్సిలర్‌గా చిదిరాల అరుణజ్ఞానేశ్వర్‌లు విజయం సాదించగా స్థానిక హైమగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ జ్యోతిరమేష్ మాట్లాడుతూ హైమాగార్డెన్‌తో పాటు 19వ వార్డు అభివృద్ధి నా బాధ్యత అన్నారు. హైమగార్డెన్‌లో సమస్యలన్నింటిని పరిష్కరించి వార్డు అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. హైమగార్డెన్‌లో రోడ్లు, సైడ్ డ్రైనేజి వ్యవస్థను శుభ్రం చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకాయల పాటి లెనిన్‌బాబు, చల్లగుల్ల రాజేష్, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బిక్కి వెంకటేశ్వర్లు, విశ్వనాథ్, శ్రీధర్, రాఘవేంద్రరావు, జయ ప్రకాష్ లోయ, వేణుగోపాల్, విజయ్, శంకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**మహబూబాబాద్ వార్త**
మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**బయ్యారం,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నలమాస మమత నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును మాజీ సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం రిబ్బన్ కట్‌చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. ఇల్లు ఒక కుటుంబ ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగు తాయన్నారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దారు నాగరాజు, తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నర్సయ్య, పగడాల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, నాశబోయిన గణేష్, సుమన్, సాయి పాల్గొన్నారు.

## పల్లెల్లో అంధకారం చేస్తున్న పల్లె వెలుగు బస్సు

**గార్ల,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**

ఖమ్మం నుండి గార్ల మీదుగా బయ్యారం వెళ్లే బస్సు అదేవిధంగా ఇల్లందు నుండి గార్ల మీదుగా ఖమ్మం వెళ్లే బస్సులు గార్లలో కొన్ని ముఖ్యమైన సెంటర్లలో స్టాపులు లేవని బస్సులు ఆపడం లేదని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అఖిలపక్ష నాయకులు కందునూరు శ్రీనివాస్, జడ సత్యనారాయణ, గంగావత్ లక్ష్మణ్, కట్టబోయిన శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం స్థానిక చేపల మార్కెట్ వద్ద బస్సులు ఆగాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె బస్సు ప్రతి చోటా ఆగుతుందని, చెయి ఎత్తిన చోట బస్సు ఆగుతుందని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు చెబుతున్నా బస్సులను ఆపకపోవడం శోచనీయం అన్నారు. ప్రతి రోజు ఆర్టీసీ బస్సులో గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చి అక్కడి నుండి తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లడానికి బస్టాప్‌లో నిలబడితే బస్సులు ఆపకపోవడం వలన ప్రజలు నిరాశకు గురవుతున్నారన్నారు. కాగా ఖమ్మం ఆర్టీసీ ఎస్.ఎం అఖిలపక్ష నాయకులతో చరవాణిలో మాట్లాడుతూ బస్సును ఇప్పటి నుండి ఆపడం జరుగుతుందని ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చూస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్కు, రాధాకృష్ణ, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ల కూపన్లను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**ప్రభుత్వ పనులకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలి**

**డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్**



నర్సింహులపేట,ఫిబ్రవరి19 ప్రభాతవార్త

అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు ఎలా నడుస్తున్నాయని ఇసుక ట్రాక్టర్లను ఆపి కూపన్లను తనిఖీ చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపెల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.. నర్సింహులపేట మండలంలోని కౌసల్యాదేవిపల్లి గ్రామానికి పరామర్శ కోసం వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఆకేరు బ్రిడ్జి పై నుండి నర్సింహులపేటకు వస్తుండగా ఇసుక ట్రాక్టర్లు తారసపడడంతో నేరుగా ఆపి కూపన్లను పరిశీలించారు.అనుమతి లేకుండా అక్రమంగా ఎలా నడుస్తున్నాయంటూ తన వెంట ఉన్న తహశీల్దార్ రమేష్ బాబును ప్రశ్నించారు.అధికారుల కను సన్నల్లోనే నడుస్తున్నాయా అంటూ చివాట్లు పెట్టారు. ప్రభుత్వ పనులకు మాత్రమే ఇసుకను తరలించాలని సంబంధించిన శాఖల ఏఈ నెంబర్లను పోలీసు వారు తీసుకొని ఏరోజుకారోజు సాయంత్రం పరిశీలించి ఉదయం పూట అనుమతి ఇవ్వాలని సూచించారు.పోలీస్ వారు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి తనిఖీ చేసి పంపించాలని ఎస్ఐ సురేష్ ను ఆదేశించారు.వెంటనే కూపన్లు లేని ఇసుక ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయాలని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని సూచించారు.ఇదిలా ఉండగా తరలించే ట్రాక్టర్లను కూడా కొన్నిటిని మార్గమధ్యంలోనే అధికారులు వదిలేసినట్టు సమాచారం.నేరుగా ఎమ్మెల్యే రంగంలోకి దిగి కూడా ట్రాక్టర్లను ఆపినా కొన్నిటిని తప్పించడంలో ఆంతర్యం ఏమిటని,ఇక అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడం ఎలా సాధ్యమవుతుందని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

## తొర్రూరు వార్త

# ఇసుక ట్రాక్టర్లు సీజ్,కేసు నమోదు : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేయడంతోపాటు ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ...ఆకేరువాగు నుండి ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్లర్లను సీజ్ చేయడంతోపాటు 1) తుప్పతూరి రాజు 2) ఐతే మురళి 3) మాదాసు రవి 4) దాసరి ప్రకాష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఇసుకను తరలించే విషయంలో ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా రవాణా చేసే ట్రాక్టర్లపై కేసు నమోదు చేస్తామని,అనుమతి పత్రాలు ఉంటేనే ఇసుక తరలించాలని,అక్రమ ఇసుక రవాణాను మానుకోవాలని హెచ్చరించారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలు అమలుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

నరసింహుల పేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండలంలోని లోక్యతండ గ్రామపంచాయతీ శివారు మూడవ తండా నర్సింహులపేట కౌసల్యదేవపల్లి గ్రామాల్లో నూతన రేషన్ షాప్ ఏర్పాటు పరమర్శ కార్యక్రమం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచి ఒకవైపు సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి చేసుకుంటూ రెండు సంవత్సర కాలంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో తీసుకపోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు చూసి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన అన్నారు ఇకనుండి రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ వాటిదే విజయం అని ఆయనే అన్నారు. అనంతరం మూడు తండా ప్రజల సౌకర్యార్థం రేషన్ సరుకులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా దూర ప్రాంతంలో ఉన్న ప్రాంతం నుండి ప్రజల కోరిక మేరకు నూతనంగా తండలో రేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం పట్ల తండా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ దేవస్థానం కమిటీ చైర్మన్ జైపాల్ రెడ్డి సర్పంచులు రాజేందర్ నాయక్ పెదమాముల యాకయ్య మండల ఎస్టీ సెల్ నాయకులు దసురు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల మధు వెంకట్ రెడ్డి సోషల్ మీడియా ఇంచార్జ చిర్ర సతీష్ గౌడ్ , యాదగిరి గౌడ్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో చేరికలు

తొర్రూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన బంగారు శ్రీను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కు రాజీనామా చేసి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మాతృ సంస్థలో చేరారు. గురువారం పార్టీ డివిజన్ కార్యాలయంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న సమక్షంలో బంగారు శ్రీను చేరారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ ప్రస్తుత సామాజికరాజకీయ పరిస్థితుల్లో కార్మిక, రైతు, పేద ప్రజల సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ వాటిపై ఐక్య పోరాటం నిర్మించాల్సిన అవసరం మరింత పెరిగిందని, విప్లవ సానుభూతిపరులు, మేధావులు, ప్రజా శక్తులు ఐక్యంగా ముందుకు రావాల్సిన సమయం ఇదేనని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన బంగారు శీను మాట్లాడుతూ తాను 2017 నుండి ఉద్యమంలో కొనసాగుతున్నానని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో విభజన కంటే ఐక్యతే అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిర్ర యాకన్న, దొన్నెకే రాములు, ఎల్లయ్య, కొమురయ్య, జక్కు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న డిగ్రీ కళాశాలలో మార్చి 13న కామర్స్ డిపార్ట్మెంట్ వారిచే నిర్వహించే జాతీయ సదస్సుకు ఉన్నత విద్య కళాశాల జాయింట్ డైరెక్టర్లను అనుమతించారు. అనంతరం డైరెక్టర్లు రాజేందర్ సింగ్ బాల భాస్కరరావు ల చేతుల మీదుగా నేషనల్ సెమినార్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిడిసి తొర్రూరు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు,నేషనల్ సెమినార్ డైరెక్టర్ డాక్టర్ జి. సుజాత, నేషనల్ సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ సునీల్,డాక్టర్ బి కృష్ణవేణి కల్చరల్ కమిటీ కన్వీనర్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు పోస్టర్ ఆవిష్కరణ అనుమతించి నేషనల్ సెమినార్ ను జరుపుకొనుటకు అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రజక**

నర్సింహులపేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రజక అన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన అజిత అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంతో నిరుపేద కుటుంబానికి చెందిన తమకు ప్రభుత్వం నుండి ఆరోగ్య సంక్షేమం కోసం సహాయం చేయాలని రజిత ఎమ్మెల్యేని వేడుకోవడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి తక్షణమే వారి కుటుంబానికి రెండు లక్షల ఎల్ఓసి అందజేశారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

తొర్రూరు ఫిబ్రవరి 19ప్రభాతవార్త

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను తూర్పాటి సాయి ముఖేష్, తూర్పాటి రాంబాబు, తూర్పాటి సతీష్ ల ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మాట్లాడుతూఆయన స్థాపించిన హిందవీ స్వరాజ్యం అంటే ప్రజల పాలన,న్యాయమైన వ్యవస్థ,స్త్రీల గౌరవానికి రక్షణ, రైతులు, పేదల సంక్షేమంయుద్ధంలో శత్రువులను ఓడించినప్పటికీ,శత్రు స్త్రీలను గౌరవించిన మహానాయకుడు శివాజీ మహారాజ్ అన్నారు. యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్, పత్తి లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, రవి, రతన్,శివ ,పవన్ ,వెంకన్న ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న డిగ్రీ కళాశాలలో మార్చి 13న కామర్స్ డిపార్ట్మెంట్ వారిచే నిర్వహించే జాతీయ సదస్సుకు ఉన్నత విద్య కళాశాల జాయింట్ డైరెక్టర్లను అనుమతించారు. అనంతరం డైరెక్టర్లు రాజేందర్ సింగ్ బాల భాస్కరరావు ల చేతుల మీదుగా నేషనల్ సెమినార్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిడిసి తొర్రూరు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు,నేషనల్ సెమినార్ డైరెక్టర్ డాక్టర్ జి. సుజాత, నేషనల్ సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ సునీల్,డాక్టర్ బి కృష్ణవేణి కల్చరల్ కమిటీ కన్వీనర్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు పోస్టర్ ఆవిష్కరణ అనుమతించి నేషనల్ సెమినార్ ను జరుపుకొనుటకు అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గూడూరులో ఛత్రపతి జయంతి

**గూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

గూడూరులో ఛత్రపతి శివాజీమహారాజ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాజీ యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో తొలుత పట్టణంలోని ప్రధాన వీధుల్లో కాషాయ జెండాలు, కండువాలతో, శివాజీమహారాజ్ విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శివాజీ విగ్రహాన్ని ఉంచి పూలమాలలు వేసి జై శివాజీ..జైజై శివాజీ అంటూ నినదించారు. ఈ సందర్భంగా పలువురు శివాజీ వీర చరిత్ర గురించి, ఆయన హిందూ ధర్మ పరిరక్షణ గురించి పోరాడిన తీరును వివరించగా సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ మాట్లాడుతూ వచ్చే జయంతి నాటికి వీరశివాజీ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తామని, విగ్రహం పెట్టిన చోట శివాజీ జంక్షన్ అని నామకరణం చేస్తామని అన్నారు. జయంతి వేడుకలను నిర్వహించేందుకు ముందుకొచ్చిన శివాజీ యువసేన బృందాన్ని



అభినందించారు. ఈ వేడుక అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇదిలా ఉండగా పట్టణంలో వరాహి చికెన్‌సెంటర్ యజమాని రవి ఆధ్వర్యంలో కూడా తన దుకాణం వద్ద చిన్నపాటి శివాజీ విగ్రహాన్ని పెట్టి హిందూ బంధువుల సమక్షంలో జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, ఉపసర్పంచ్ చంటి స్వామితో పాటు పలు హిందూ సంస్థల ప్రతినిధులు, సేవికా సమితి మహిళలు,




## ఇంటర్ పరీక్షలకు 248 మంది

**గూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు గూడూరు మండలంలోని వివిధ కళాశాలలకు చెందిన 248 విద్యార్థులు హాజరు కానున్నారు. గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రం నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఈ పరీక్షలు రాయనుండగా వచ్చే నెల 17 వరకు వార్షిక పరీక్షలు కొనసాగనున్నాయి. స్థానిక జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులతో పాటు బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల కళాశాల, దామరవంచ గిరిజన గురుకుల కళాశాల, మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే బాలిక గురుకుల కళాశాలల విద్యార్థులు గూడూరు పరీక్షా కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారని ప్రిన్సిపాల్ పరుశురాములు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ సమయం ఉంటుందని తెలిపారు. పరీక్షల ప్రారంభ సమయానికల్లా పరీక్షా కేంద్ర నిర్వహణకు అవసరమైన అన్న ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

## మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన

**కేసముద్రం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



మండలం కల్వల మోడల్ స్కూల్, కళాశాలలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత ఉద్యోగులుగా జీవితంలో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయులు మద్దినేని వీరబాబు, సురేందర్, పిడి లలిత, హెల్త్ కేర్ ప్రవళిక పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

**నడికూడ, ఫిబ్రవరి 19(ప్రభత వార్త):**

వ్యవసాయ శాఖ నడికుడ మండలం ఆధ్వర్యంలో ముస్త్యాలపల్లి గ్రామంలో "నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్"పథకంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్పందన ఎన్జీవో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి రైతులు తప్పకుండా తమకున్న భూమిలో మొదటగా కొంతవరకైనా ఎలాంటి ఎరువులు పురుగుమందులు వాడకుండా కేవలము సహజ సిద్ధ పద్ధతిలో మాత్రమే పంటలు వేసి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. రసాయనాల వినియోగం లేకుండా పంటలు పండించడం, స్థానిక గోమయం, గోమూత్రం వినియోగం, జీవామృతం, ఘన జీవామృతము, బీజామృతం వాడకము, మల్చింగ్ నేలతడిని కాపాడటం, మిశ్రమ పంటలు !! అంతర పంటలు వేసుకోవడం వంటివి ఈ సహజ సిద్ధ వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశము. గతంలో పశువుల ఎరువు, చెరువు మట్టి, గొర్రెల మందలను పొలంలో తిప్పడం ద్వారా రైతులు తమ పొలాలకు ఎరువులను అందించేవారని తెలపడం జరిగింది ఈ కాలంలో వివిధ రకాల పంటలపై విచ్చలవిడిగాఎరువులు, రసాయనాలను వాడడం వల్ల దాని ప్రభావం మానవాళి ఆరోగ్యం పై పడటంతో పాటు నేల సారవంతము కూడా క్రమేణ క్షీ ణిస్తుంది. అదేవిధంగా ఈ గ్రామంలో సహజ సిద్ధ పద్ధతిలో జీవామృతం, బీజామృతము తయారు చేసే బి. ఆర్. సి సెంటర్ ను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. సహజసిద్ధ పద్ధతిలో సాగు చేసేటటువంటి వరి పొలాలను కూడా రైతులతో పాటు కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక. జైసింగ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు జనగం ప్రదీప్, మాదారపు రామకృష్ణ , స్పందన ఎన్జీవో రిప్రజెంటేటివ్ దేవేందర్ రెడ్డి గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు యువ ఫౌండేషన్ ప్రోత్సాహం

**గూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**




ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడా నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యువ ఫౌండేషన్ ఎల్లవేళల తమ సహాయసహకారాలు అందజేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు మండలంలోని నేలవంచకు చెందిన మూతి భద్రి, మూతి పాపారావులు తెలిపారు. యువతను చెడు మార్గం వైపు వెళ్లకుండా చూసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అలాంటి క్రీడలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఏజెన్సీ గూడాల్లో ప్రోత్సహించి క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడోత్సవాలలో పాల్గొనే ఆదివాసీ యువ క్రీడాకారులకు తమ వంతు ప్రోత్సాహకంగా ఫౌండేషన్ ద్వారా టీ షర్టులు, క్రీడా సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గంగారం మండలం వెంకమ్మగుంపు నుండి కొత్తగూడ మండలంలో జరుగుతున్న క్రీడోత్సవాల్లో పాల్గొనేందుకు వెళుతున్న క్రీడాకారులకు కూడా క్రీడా దుస్తులను అందజేసినట్లు మూతి భద్రి తెలిపారు.

## బాధితుడి ఇంటికే వెళ్లి కేసు నమోదు

ఆత్మకూరు ప్రభాత వార్త ఫిబ్రవరి 19,



ప్రజా కేంద్రిత విధానంతో బాధితులకు మరింత సులభ, సానుభూతిపూర్వక సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ అధికారులు మల్కపేట గ్రామంలో బాధితుడి నివాసానికి స్వయంగా వెళ్లి ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేశారు. మల్కపేట గ్రామానికి చెందిన బాధితుడి ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 22/2026గా, భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ఎస్) చట్టంలోని సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు ఎస్‌హెచ్ఓ తెలిపారు. కేసు నమోదు అనంతరం ఎఫ్ఐఆర్ ప్రతిని బాధితుడికి అక్కడికక్కడే అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ మాట్లాడుతూ, పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో బాధితుల ఇళ్లకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించడం, కేసులు నమోదు చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సిఐ తోపాటు ఎస్ఐ తిరుపతి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మాందారిపేటలో ॥ కె.వి లైన్ వివాదం తీవ్రం

**– నిరసనల మధ్య 24 గంటలు విద్యుత్ నిలిపివేతపై ఆగ్రహం**

**. శాయంపేట, ఫిబ్రవరి 19, (ప్రభాత వార్త)**

:శాయంపేట మండలం పరిధిలోని మాందారిపేట గ్రామంలో 11 కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు అంశం కొత్త మలుపు తిరిగింది. ప్రధాన రహదారి పక్కన ఉన్న నివాస గృహాలపై నుంచి లైన్ వేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. గ్రామస్తుల నిరసనల నేపథ్యంలో చర్యకు ప్రతిచర్యగా విద్యుత్ శాఖ అధికారులు రహదారి పక్కన ఉన్న ఇళ్లకు కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు సమాచారం. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై చర్చలు జరిపి పరిష్కారం కనుగొనాల్సిన సమయంలో విద్యుత్ నిలిపివేయడం తగదని వారు అంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది ఒత్తిడి తంత్రంగా కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, గతంలో 11 కె.వి లైన్ పెద్దమ్మ కుంట చెరువు మార్గం ద్వారా కొనసాగేది. ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు సొంత ప్రయోజనాల కోసం లైన్‌ను ప్రధాన రహదారి వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. తాము భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనుచరులమని చెప్పుకుంటూ కొందరు విద్యుత్ శాఖ అధికారులతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి పాత లైన్‌ను యథావిధిగా పెద్దమ్మ కుంట చెరువు మార్గంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల అభివృద్ధి పేరుతో చెరువులో నిర్మాణాలు చేపట్టడం, మట్టిని ఎత్తుగా పోయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిలో వేసిన కరెంటు స్తంభాలను వెంటనే తీసి పెద్దమ్మ కుంట మార్గంలో యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

## సీఎం కప్ స్టేట్ లెవెల్ కు నలుగురు

**కేసముద్రం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



మండలం లోని కల్వల మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులు సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచగా రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. నెట్ బాల్ క్రీడలో సామెల్, మెంతుల రూపస్, బోల యోగేశ్వర్, అద్భుతమైన ప్రతిభ కనబరచి స్టేట్ లెవల్ కు సెలెక్టయ్యారు. ఖోఖోలో గుగులోతు నవీన్, ఉత్తమ క్రీడా ప్రతిభను కనబరిచి రాష్ట్ర ఎ ో ట ీ ల క ు ఎంపికయ్యారు. కేసముద్రం మండలం నుంచి నలుగురు సెలెక్ట్ కావడం పట్ల మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపాల్ పరిమి నవీన్ క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో సైతం రాణించాలని కోరారు. పిడి లలితను అభినందించారు.

## హనుమంతుడికి ఇనగాల ప్రత్యేక పూజలు

**ఫిబ్రవరి 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హనుమకొండ ములుగు రోడ్డులోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో నూతన సభా మండపం నిర్మాణం నేపథ్యంలో ఆశ్రమంలో ఉన్న శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామీ వారి ఆలయం మార్పులో బాగంగా శ్రీ హనుమాన్ మూలమూర్తి ప్రతిష్ట, ఆశ్రమంలో నూతనంగా నిర్మించబోవు శ్రీ గణపతి సచ్చిదానంద సభా మండపం శంకుస్థాపన, నిర్మాణం పనుల సందర్భంగా గురువారం ప్రత్యేక హనుమత్ హోమాన్ని ఆలయ పూజారులు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ డి సి సి అధ్యక్షులు మరియు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు.



## బాలికల డిగ్రీ కళాశాలలో మెగా ప్లేస్‌మెంట్, కెరీర్ ఎక్స్‌పో విజయవంతం

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:




తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల మహబూబాబాద్‌లో నిర్వహించిన మెగా ప్లేస్‌మెంట్, కెరీర్ ఎక్స్‌పో-2026 విజయవంతం అయినట్లు ప్రిన్సిపల్ ఎం.బిందు మాధురి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో 240 మంది విద్యార్థులు పాల్గొనగా యంగ్ ఇండియా, టెక్ మహీంద్ర, టెలిపెర్ఫార్మెన్స్, మెడ్‌ప్లెస్, శ్రీరామ్ ఫైనాన్స్ తదితర సంస్థలు నియామక ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 116మంది విద్యార్థినిలకు జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వగా 48శాతం ప్లేస్‌మెంట్ సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సివో రత్నకుమారి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శోభాదేవి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, ఇతర బృందం పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఖోఖో సమాఖ్య జాతీయజట్టుకు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :



యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో బి.ఏ (హెచ్‌ఈపీ) మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న జీ.దినేష్ జాతీయస్థాయి ఖోఖో జట్టుకు ఎంపిక కావడం గర్వకారణం ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ దినేష్ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఈ విజయానికి మూలం అని భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏటి బిటి ప్రసాద్, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ ప్రసాద్ క్రీడా విభాగం సిబ్బంది దినేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశబహుజన మూలవాసులకు ఆరాధ్యరాజు ఛత్రపతి శివాజీ మహరాజ్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలో బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శివాజీ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ హిందూ మతానికి పునాదులైన బ్రాహ్మణులు శివాజీ ఒక శూద్రుడు అని నేటి మాటలలో చెప్పాలంటే ఒక బీ.సీ అని, పట్టాభిషేకంలో వాళ్ళకాళ్లతో ఆయన నుదుటి పైన తిలకం దిద్ది ఆయనను అవమానించారు. నేడు ప్రజల్ని బ్రాహ్మణుల వైపుతిప్పుకోవడానికి శివాజీ హిందూరాజ్యం కోసం కొట్లాడాడని చరిత్ర వక్రీకరిస్తున్నారని దళిత గిరిజన బహుజనులు శివాజీ చరిత్ర తెలుసుకోవాలని శివాజీ ముమ్మాటికి బహుజన చక్రవర్తి అని దేశ మూలవాసులకు దిక్సూచి అనిచత్రపతి సాహు మహరాజ్, జ్యోతి భాపులే, అంబేత్కర్ల మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థిసంఘం నాయకులు తరుణ్, నవీన్ అఖిల్, అన్వేష్, మేఘన, శ్రావణి, భవాని, మధుకర్, రాజుకుమార్, శివరమేష్, నవీన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యచరణ చేపట్టాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ అధికారులతోవ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్, రైతు నేస్తం, డిజిటల్ వ్యవసాయ మిషన్, కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతుల నమోదు, సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్, పిఎం కిసాన్, ఎరువుల విక్రయాలపై యాప్ పై అవగాహన, రైతు బీమా తదితర వ్యవసాయ అంశాలపై ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ది నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, చిట్టచివరి రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి దూరం కాకుండా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కార్మిక వ్యయాలు తగ్గించి దిగుబడులు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని, భూసార పరీక్షల ద్వారా సరైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ కింద పంటల ఉత్పాదకత పెంపు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.డిజిటల్ వ్యవసాయ మిషన్, పిఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తిచేయాలని, నమోదు చేసుకున్న రైతులకు రైతు బీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. రైతు నమోదు చాలా తక్కువగా ఉందని వారంలో పూర్తి చేయాలని స్పష్టంచేశారు. సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ కింద రసాయన రహిత సాగుకు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. యూరియా కొరకు రైతులు యాప్ ద్వారా నమోదుకు రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఎరువుల నాణ్యత నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వ్యవసాయ రంగం జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పాల్, రమేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసం కోల్పోతున్న ప్రభుత్వం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పటికీ ఎన్నికల సరళిని ఓటింగ్ విధానాన్ని చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్నట్లుగానే కనిపిస్తుందని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. మున్సిపల్ ఎన్నికలలో మొత్తం పోలైన 37లక్షల ఓట్లలో కాంగ్రెస్‌పార్టీ 15లక్షల ఓట్లని సాధిస్తే బిఆర్ఎస్ 11లక్షల ఓట్లని బిజెపి ఐదులక్షల ఓట్లను సాధించాయంటే పాలకపక్ష కాంగ్రెస్‌కంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ బీజేపీలు కలిసి ఎక్కువఓట్లు సాధించాయి. కాబట్టి మెజార్టీ ప్రజలు కాంగ్రెస్‌పాలనపట్ల అసంతృప్తిగా ఉన్నారని స్పష్టం అవుతుందని అభిప్రాయ పడినారు. పంచాయతీ ఎన్నికలలో, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షాలు కూడా గట్టి పోటీ ఇచ్చాయని దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ ఇంకా బలంగాఉండటం వలన కాంగ్రెస్‌కి స్థానిక ఎన్నికలలో మెజార్టీ స్థానాలు దక్కాయని అభిప్రాయపడినారు. మున్సిపల్ ఎన్నికలలో ఒక్కొక్క అభ్యర్థి సగటున 20నుండి 25లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు అదేవిధంగా కార్పొరేషన్ డివిజన్‌లలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలిచినవారు ఎలా ప్రజాసేవ చేస్తారని విమర్శించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి ఖర్చుచేస్తున్నా ఎన్నికల కమిషన్ పోలీస్ డిపార్ట్మెంటు చోద్యం చూడటం వలన ప్రజాస్వామ్యం అవహాస్యం పాలైందని అభిప్రాయం వ్యక్తంచేశారు.

# కాటారంలో మిన్నంటిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### భారీ బైక్ ర్యాలీతో హోరెత్తిన వీధులు

కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



జయహో శివాజీ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ కీ జై అంటూ యువత చేసిన నినాదాలతో కాటారం మండల కేంద్రం మారుమోగింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

**భారీ బైక్ ర్యాలీ..కాషాయమయమైన కాటారం..**

ఈ సందర్భంగా యువత భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో కాషాయ జెండాలు ధరించి, శివాజీ వేషధారణలో ఉన్న యువకులు ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్తుంటే కాషాయమయమైంది. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**భావితరాలకు శివాజీ చరిత్ర స్ఫూర్తిదాయకం...**

అనంతరం స్థానిక భక్తాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముద్దసాని బలరామకృష్ణ, శివరాం, కాగితపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, ధర్మాన్ని రక్షించడంలో శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలు అజరామరమని కొనియాడారు.నేటి యువత శివాజీ ధైర్యాన్ని, దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుండే శివాజీ మహారాజ్ చరిత్రను, వారి దైవభక్తిని వివరించాలన్నారు.స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు.

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం...**

శివాజీ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువత, మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచాయతి నూతన భవనానికి భూమి పూజ

**పలిమెల , ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



పనిమెల మండలం దమ్మూరు గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు నూతన గ్రామపంచాయతి భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రైనేని రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.20 లక్షల వ్యయంతో ఈ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలకు అన్ని సేవలు ఒకే చోట..ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ మాట్లాడుతూ... గ్రామపంచాయతి భవనం నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు అన్ని సేవలు ఒకే చోట అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల సమన్వయం మరింత సులభం అవుతుందని ఆయన పేర్కొన్నారు.పనులు నాణ్యతతో పూర్తి చేయాలి...మండల పంచాయతి అధికారి చల్ల ప్రకాష్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతి భవనం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్మాణ ప్రణాళిక వివరాలుపంచాయతీరాజ్ ఇంజనీర్ సతీష్ భవన నిర్మాణ ప్రణాళిక వివరాలను వెల్లడించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలతో భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి రామ్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ఇది ముఖ్యమైన అడుగు అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ రైనేని రాజబాబు గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని గ్రామ ప్రజలు అభినందించారు. నూతన గ్రామపంచాయతి భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ పరిపాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా మారుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పలిమెల మండలంలో జల్ సేవా ఆంకలన గ్రామసభలు

**పలిమేల ప్రభాతవార్త**



పలిమేల మండలం లెంకలగడ్డ, నీలంపల్లి, సర్వాయిపేట, దమ్మూరు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. తాగునీటి సమస్యల నివారణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించారు.

**గ్రామసభల వివరాలు...:** ఈ గ్రామసభల్లో తాగునీటి వనరుల స్థితి, సరఫరా వ్యవస్థ, బోర్‌వెల్స్ పనితీరు, పైప్‌లైన్ లీకేజీలు, నిల్వ ట్యాంకులపై చర్చ జరిగింది. వేసవి కాలంలో నీటి కొరత రాకుండా బోర్‌వెల్ మరమ్మత్తులు, కొత్త మోటార్లు, పైప్‌లైన్ పునరుద్ధరణలకు ప్రాధాన్యత నిర్ణయించారు. గ్రామ ప్రజల సూచనలు, అభిప్రాయాలను అధికారులు విని తక్షణ చర్యలు తీసుకోవాని హామీ ఇచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి రాం, మండల పంచాయతి అధికారి చల్ల ప్రకాష్, పంచాయతి కార్యదర్శులు దుర్గం రాంబాబు, జల్లి పీటర్ పాల్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు నీటి వృథా నివారణ, మోటార్ల నిర్వహణ, ట్యాంకుల శుభ్రతపై అవగాహన పెంచాలని సూచించారు.

**జల్ సేవా ఆంకలన పథకం...:**జల్ జీవన్ మిషన్ భాగంగా గ్రామీణ తాగునీటి సేవలను శాస్త్రీయంగా అంచనా వేసే పథకం ఇది. నీటి నాణ్యత, సరఫరా నిరంతరత, నిర్వహణను పరిశీలించి లోపాలను సరిదిద్దుతుంది. డేటా సేకరణ, ఫీల్డ్ వెరిఫికేషన్, నాణ్యత పరీక్షలు, స్కోరింగ్ ద్వారా గ్రామాలకు ర్యాంకింగ్ ఇస్తారు.

**ప్రధాన లక్ష్యాలు...:** ప్రతి ఇంటికి నీటి సరఫరా అంచనా. నీటి నాణ్యత, సరఫరా సమయం పరిశీలన. గ్రామ జల కమిటీల పనితీరు సమీక్ష. ముందస్తు చర్యలతో వ్యాధుల నివారణ, పారదర్శకత పెంపు.

**పంచాయతీల పాత్ర...:** పైప్‌లైన్ నిర్వహణ, ట్యాంకుల శుభ్రత, మోటార్ల మరమ్మత్తు, ఫిర్యాదుల పరిష్కారం పంచాయతీల బాధ్యత. గ్రామ జల సంఘాలు ప్రజలతో కలిసి వ్యవస్థ నడుపాలి.ప్రయోజనాలుసురక్షి త నీరు అందుబాటు, సరఫరా అంతరాయాలు తగ్గుదల, వ్యాధుల నివారణ, పోటీ భావన పెరుగుదల. డిజిటల్ యాప్‌లతో రియల్‌టైమ్ మానిటరింగ్ జరుగుతోంది.సవాళ్లుపాత పైప్‌లైన్ లీకేజీలు, విద్యుత్ అంతరాయాలు, సాంకేతిక సిబ్బంది కొరత, భూగర్భజలాల తగ్గుదల. ప్రజల సహకారంతో ఈ సమస్యలను అధిగమించి వేసవిలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌ల పంపిణీ..

**ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలి**

**వాసవి క్లబ్ కాటారం అధ్యక్షులు మద్ది కమల మనోహర్**

**కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని వాసవి క్లబ్ కాటారం అధ్యక్షుడు మద్ది కమల మనోహర్ ఆకాంక్షి ంచారు. గురువారం మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ హై స్కూల్‌లో వాసవి క్లబ్ కాటారం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్‌లు మరియు పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి, ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. తద్వారా తమ తల్లిదండ్రులకు మరియు చదువుతున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి మద్ది సంపత్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్, కాటారం మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు మద్ది నీరజ పాల్గొన్నారు. అలాగే క్లబ్ సభ్యులు పవిత్రం శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నమనేని సాయి వాణి, పాఠశాల కరస్పాండెంట్ అన్నమనేని పృధ్వీధర్ రావు , ఉపాధ్యాయురాలు శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో కేంబ్రిడ్జి విద్యార్థుల ప్రతిభ

**కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

భారతీయ వీర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో కేంబ్రిడ్జి పాఠశాల విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను చాటారు. శివాజీ మహారాజ్ జీవితం, ఆయన ధైర్యసాహసాలు మరియు హిందూ స్వరాజ్య స్థాపన ఇతివృత్తంగా నిర్వహించిన చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీల్లో ఈ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..నేటి తరానికి శివాజీ వంటి మహనీయుల ఆశయాలను, పోరాట పటిమను తెలియజేయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులు గీసిన చిత్రాలు శివాజీ మహారాజ్ శౌర్యాన్ని ప్రతిబింబించగా, వ్యాసాలు ఆయన పరిపాలనా దక్షతను వివరించాయి. అత్యంత ప్రతిభ కనబరిచిన విజేతలకు ఉత్సవ కమిటీ సభ్యులు చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నమనేని పృధ్వీధర్ రావు, ప్రధానోపాధ్యాయురాలు అన్నమనేని సాయి వాణి, ఉపాధ్యాయులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. కేంబ్రిడ్జి పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. శివాజీ మహారాజ్ పాలనపై అద్భుతమైన వ్యాసాలు రాసి బహుమతులు అందుకున్నారని,ఈ కార్యక్రమం విద్యార్థులలో దేశభక్తిని మరియు సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడిందని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.



## విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



విద్యా ప్రమాణాల పెంపు, సౌకర్యాల అభివృద్ధిపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలోపీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో 8 పాఠశాలలు పీఎం శ్రీకి ఎంపికైనట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరయ్యారు. పీఎం శ్రీ పాఠశాలల ద్వారా విద్యా ప్రమాణాలను మరింతగా అభివృద్ధి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పీఎం శ్రీ పథకంలో ఎంపిక చేసి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు.పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థులకు సైన్స్ మరియు రీసెర్చ్ రంగాల్లో శిక్షణ, క్షేత్ర పర్యటనలు, ఇండస్ట్రియల్ విజిట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు, క్రీడా సామగ్రి, బోధనా సామగ్రి, విద్యార్థులకు ఐడీ కార్డులు, బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్, వృత్తి విద్యా పరికరాలు, చైల్డ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ చర్యలు, విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (కరాటే) శిక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.అలాగే ఈ నెలాఖరులోగా అవసరమైన సామగ్రి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు ఆధారిత హాజరు 100 శాతం నమోదు అయ్యేలా జిల్లా విద్యాశాఖ అధికారి నుండి మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డీఈఓ రాజేందర్, పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ కోసమే స్కూల్ వ్యాను దగ్ధం చేశారు

**బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.**

**చిట్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

ప్రైవేటు పాఠశాలల వ్యాన్ ల ఫిట్ నెస్ పై జిల్లా మండల విద్యాశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించి, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండలంలోని చల్లగారిగ రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన స్కూల్ వ్యాన్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమై 10 రోజులు గడుస్తున్నప్పటికీ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదమన్నారు. ఈమేరకు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చల్లగారిగ రైసింగ్ సన్ పాఠశాల కు చెందిన స్కూలు వ్యాను పూర్తిస్థాయిలో ఫిట్ నెస్ లేని కారణంగా షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు ఆరోపించారు . ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సుల ను ప్రైవేటు యాజమాన్యాలు నడుపుతున్నారని మండిపడ్డారు. ఆర్టీఏ స్థాయి అధికారుల నుండి, జిల్లా ,మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాల నుండి డబ్బులు దండుకుని వాహనాలను నడిపిస్తున్నారని అన్నారు. సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్నప్పటికీ ఇలాంటి విచారణ చేపట్టకపోవడం పట్ల పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రైజింగ్ సన్ కరస్పాండెంట్ వ్యాను ఇన్సూరెన్స్ కోసం వ్యాను ను షార్ట్ సర్క్యూట్ సాకుతో తగలబెట్టినట్లు ఆరోపణలు గుప్పించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించని యెడల బిజెపి ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకుడు గజనాల రవీందర్, నాయకులు ఓదెల శ్రీహరి, రాజు తదితరులు ఉన్నారు. అయితే ఈ విషయమై రైసింగ్ సన్ పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రమేష్ ను వివరణ కోరగా తమ పాఠశాలకు చెందిన స్కూల్ వ్యాన్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు చెప్పారు. వ్యాను దగ్ధంతో తనకు ఆస్తి నష్టం జరిగిందని పేర్కొన్నారు తమ పాఠశాల పరువు, ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇతర పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు వివిధ పార్టీల నాయకులను రెచ్చగొట్టి తమపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని వివరణ ఇచ్చారు. ఇలాంటి అసత్యపు ఆరోపణలను విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మవద్దని, పనిగట్టుకుని జాతీయ పార్టీల నాయకులు తమపై ఆరోపణలు చేయడం మానుకోవాలని రమేష్ కోరారు.